# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 1 సంచిక :269 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి సోమవారం 5 అక్టోబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :269 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI MON 5 OCTOBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur





## ఏపీలో 'తల్లికి వందనం'.. రెండో విడతకు రంగం సిద్ధం

- సుమారు 3.29 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.13,000 జమ
- ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం.. సీఎంవో అనుమతి కోసం నిరీక్షణ
- వచ్చే వారం లేదా రెండు వారాల్లో నిధులు విడుదలయ్యే అవకాశం




ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం రెండో విడత నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలపగా, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి తుది అనుమతి రావడమే మిగిలి ఉంది. సీఎంవో నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన

- మిగతా 2లో

## ఫ్లైదుబాయ్ ఘటన తరహాలో దాడులు చేయండి..
### అల్ ఖైదా మద్దతు పత్రిక పిలుపు

- అమెరికా, ఇజ్రాయెల్ విమానాలపై దాడులకు అల్ ఖైదా మద్దతుదారుల పిలుపు
- ఇటీవలి ఫ్లైదుబాయ్ హైజాక్ యత్నాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచన
- 9/11 దాడులను గుర్తుచేస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో కథనం
- 'అల్ బయాన్' అనే వారపత్రికలో ఈ మేరకు పిలుపునిచ్చిన ఉగ్రవాదులు

- మిగతా 2లో





## అది ఆగ్రహం కాదు, ఉత్సాహం..
### జైరాం రమేశ్‌కు చంద్రబాబు, లోకేశ్ కౌంటర్

- మదనపల్లె సభపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ట్వీట్
- ప్రజాగ్రహం అంటూ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు
- తీవ్రంగా స్పందించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్
- అది ప్రజల ఉత్సాహమే తప్ప ఆగ్రహం కాదని చంద్రబాబు వివరణ
- వాస్తవాలు తెలుసుకోకుండా ట్వీట్ చేస్తారా అంటూ లోకేశ్ ఫైర్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్టుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. వాస్తవాలు తెలుసుకోకుండా, తప్పుడు సమాచారం ఆధారంగా వ్యాఖ్యలు చేయడం ఏంటని వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అది ప్రజాగ్రహం కాదని,

- మిగతా 2లో



## జైరాం.. మీరింత తొందరపడతారని నేను అనుకోలేదు

- జైరాం రమేశ్ పోస్టుపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆగ్రహం
- ఏపీ సభలో కనిపించింది ప్రజల ఉత్సాహమేనని స్పష్టీకరణ
- అది ప్రజాగ్రహమంటూ జైరాం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- కాంగ్రెస్ నేతపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తీవ్ర అభ్యంతరం
- అన్నమయ్య జిల్లా సభ ఘటనపై సోషల్ మీడియాలో మాటల యుద్ధం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్‌పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో స్పందించారు. "జైరాం, నమ్మలేకపోతున్నాను. మీరింత తొందరపడతారని

- మిగతా 2లో

## 3డీ ప్రింటింగ్ తో పేదల ఇళ్లు..
### చంద్రబాబు సర్కారు వినూత్న ముందడుగు

- రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం
- మరో 6 లక్షల ఇళ్ల మంజూరుకు కేంద్రమంత్రి హామీ
- బుర్రిపాలెంలో 3డీ ప్రింటింగ్ టెక్నాలజీతో పైలట్ ప్రాజెక్టు
- 2029 నాటికి పేదలందరికీ ఇళ్లు నిర్మిస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏపీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్ అన్న శివరాజ్‌సింగ్ చౌహాన్



ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. అత్యాధునిక 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో వేగంగా, పటిష్టంగా, తక్కువ ఖర్చుతో ఇళ్లను నిర్మించే బృహత్తర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2029 నాటికి రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే లక్ష్యంతో, ఏకంగా 9 లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు పట్టాభిషేకం చేయాలని సంకల్పించింది. ఈ మహాయజ్ఞంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

- మిగతా 2లో

## విమానాన్ని కూల్చేయాలనుకున్నా: ఫ్లైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం

- ఫ్లైదుబాయ్ విమానాన్ని కూల్చేయాలన్నది తన ప్లానేనన్న కోపైలట్
- విచారణలో నేరాన్ని అంగీకరించిన హమామ్ అల్-హమామీ
- కెప్టెన్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి దాడి చేశానని వెల్లడి
- హమామ్ సోషల్ మీడియాలో వేలకొద్దీ ఉగ్రవాద పోస్టుల గుర్తింపు
- ఈ కుట్ర వెనుక ఉగ్రసంస్థల హస్తంపై ఇజ్రాయెల్, సౌదీ ఏజెన్సీల దర్యాప్తు



- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# ఫ్లైదుబాయ్ ఘటన తరహాలో దాడులు చేయండి..

## అల్ ఖైదా మద్దతు పత్రిక పిలుపు

అంతర్జాతీయంగా మరోసారి ఉగ్రవాద దాడుల కలకలం రేగింది. అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన విమానాలపై దాడులు చేయాలంటూ అల్ ఖైదా మద్దతుదారులు పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన ఫ్లైదుబాయ్ విమాన హైజాక్ యత్నాన్ని, 2001 సెప్టెంబర్ 11 దాడులను స్ఫూర్తిగా తీసుకుని 'కాపీక్యాట్ దాడులు' (అచ్చం అలాంటి దాడులే) చేయాలని తమ పత్రిక ముఖంగా రెచ్చగొట్టారు. ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా భద్రతా ఏజెన్సీలను అప్రమత్తం చేసింది. అల్ ఖైదా మద్దతుతో నడుస్తున్న 'అల్ బయాన్' అనే అరబిక్ వారపత్రిక ఈ మేరకు ఓ కథనాన్ని ప్రచురించింది. "యుద్ధం ఇంకా ముగియలేదు. జియోనిస్టులు, అమెరికన్లు, ఇస్లాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఇతర అవిశ్వాసులను మోసుకెళ్లే విమానాలు ఇంకా ఆకాశంలో ఎగురుతూనే ఉన్నాయి. సెప్టెంబర్ 11, సెప్టెంబర్ 30న జరిగినట్లుగా వాటిని లక్ష్యంగా చేసుకోవచ్చు" అని ఆ కథనంలో పేర్కొన్నారు. 9/11, ఫ్లైదుబాయ్ ఘటనలకు సంబంధించిన చిత్రాలను కూడా దీనికి జోడించారు. కొద్ది రోజుల క్రితం దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళుతున్న ఫ్లైదుబాయ్ విమానాన్ని నేలకూల్చేందుకు విఫలయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆ విమాన కో-పైలట్, కాక్‌పిట్‌లోని గొడ్డలితో కెప్టెన్‌పై దాడి చేసి విమానాన్ని తన ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటనలో విమానం వేగంగా కిందకు దూసుకెళ్లి పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది. ఈ హైజాక్ యత్నానికి పాల్పడిన కో-పైలట్ ఒమన్‌కు చెందినవాడని, అతనికి తీవ్రవాద భావజాలం ఉందన్న కారణంతో గతంలోనే ఒమన్ అధికారులు విమానాలు నడపకుండా నిషేధం విధించారని దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలోనే అల్ ఖైదా మద్దతుదారులు ఈ ఘటనను ఓ విజయంగా చిత్రిస్తూ దాడులకు పిలుపునివ్వడం గమనార్హం. శనివారం టెలిగ్రామ్ ఛానళ్లలో ఈ పోస్ట్ సర్క్యులేట్ అయినప్పటికీ, ఆ తర్వాత దానిని తొలగించినట్లు తెలుస్తోంది.

# అది ఆగ్రహం కాదు, ఉత్సాహం..

- మొదటి పేజి తరువాయి

ప్రజల ఉత్సాహం అని స్పష్టం చేస్తూ ఘాటుగా బదులిచ్చారు.

### అసలేం జరిగింది?

ఇటీవల అన్నమయ్య జిల్లా మదనపల్లెలో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' పనుల ప్రారంభోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతుండగా, సభలో ఉన్న కొందరు యువకులు కేకలు, అరుపులతో కాస్త గందరగోళం సృష్టించారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని, వారిని శాంతపరిచి ప్రసంగం సజావుగా సాగేలా చూశారు. అయితే, ఈ ఘటనకు సంబంధించిన వీడియోను సులేమాన్ ఖాన్ అనే నెటిజన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. 'మొదట ఉద్యోగాలు ఇవ్వండి' అంటూ సభలోని వారు నినాదాలు చేశారని తప్పుడు సమాచారాన్ని జోడించాడు. ఈ పోస్టును జైరాం రమేశ్ రీపోస్ట్ చేస్తూ, "ప్రజల్లో ఎంత ఆగ్రహం ఉందో ఆర్థిక మంత్రి స్వయంగా చూస్తున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని ప్రజలను నిశ్శబ్దంగా మార్చాల్సి వచ్చింది" అని వ్యాఖ్యానించారు.

### చంద్రబాబు, లోకేశ్ తీవ్ర స్పందన

జైరాం రమేశ్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "జైరాం జీ, జరిగిన దానికి మీ వ్యాఖ్యానానికి ఏమాత్రం సంబంధం లేదు. మీరు దేన్నైతే ప్రజాగ్రహం అని తప్పుగా చిత్రీకరించాలని చూస్తున్నారో, అది వాస్తవానికి ప్రజల నుంచి వచ్చిన అపూర్వమైన, ఉత్సాహపూరితమైన స్పందన. సభలో వారి ఉత్సాహం అధికంగా ఉండటంతో, కార్యక్రమం సజావుగా సాగేందుకు నేను జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ప్రజల ఉత్సాహాన్ని ఆగ్రహంగా పొరబడటం చూస్తుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలకు మీరు ఎంత దూరంగా ఉన్నారో అర్థమవుతోంది. రాజకీయ ప్రేరేపిత సోషల్ మీడియా కథనాలతో వాస్తవాలను మార్చలేరు" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

మంత్రి నారా లోకేశ్ కూడా ఈ వ్యవహారంపై ఘాటుగా స్పందించారు. "ఫేక్ న్యూస్‌ను తయారుచేసేది ఇలాగే. సీనియర్ కాంగ్రెస్ నేతలు వాస్తవాలను కూడా సరిచూసుకోకుండా దాన్ని ప్రచారం చేస్తారు. ఉద్యోగాలు కావాలంటూ ఆర్థిక మంత్రి ప్రసంగానికి స్థానిక యువత అంతరాయం కలిగించారన్నది పూర్తిగా అవాస్తవం. ప్రజలతో సాధారణ సంభాషణను ఉద్దేశపూర్వకంగా కత్తిరించి, వక్రీకరించి కట్టుకథ అల్లుతున్నారు. జైరాం రమేశ్ గారూ, మీలాంటి సీనియర్ నేత ట్వీట్ చేసే ముందు వాస్తవాలు సరిచూసుకోవాలి. ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం తగదు. ఆ అబద్ధాన్ని తొలగించండి" అని లోకేశ్ డిమాండ్ చేశారు.

# 'కమర్షియల్'కు క్వీన్ ఆమెనా..?

- సీనియర్‌ను రానివ్వకుండా... మొత్తం కమర్షియల్‌ను 'అమ్మ' కంట్రోల్‌లోకి తీసుకున్నారా?
- 'అమ్మ' ప్రసన్నమైతేనే పని ముందుకా?
- వెసల్‌కు బెర్త్ కావాలంటే ఒక రేటు ఉందా?
- డబ్బులు ఇస్తే బెర్త్‌పై పని... ఇవ్వకపోతే యాంకరేజ్‌కా?
- "పైవారికి ఎవరి వాటా వారికి పంపిస్తా" అంటున్నారన్న ఆరోపణల్లో నిజమెంత?
- ఆన్‌లైన్ సిస్టమ్ ఉన్నా పర్సనల్‌గా కలవాల్సిందేనా?
- జూనియర్ స్టాఫ్‌ను సొంత పనులకు వాడుకుంటున్నారా?
- 'గ్రీన్ ఎనర్జీ' వెనుక అసలు కథేంటి?
- విజిలెన్స్ ఉన్నా ఫోన్, మెయిల్ పనిచేయవా?
- గతంలో సీబీఐ రైడ్ జరిగినా మార్పు రాలేదన్న ప్రచారంలో నిజమెంత?

'పెన్ పవర్' ఇన్వెస్టిగేషన్ గ్రౌండ్ రిపోర్ట్। ఎపిసోడ్--2

**ఇన్వెస్టిగేషన్ నెట్ వర్క్ , పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 04 :** విశాఖపట్నం పోర్టు కమర్షియల్ డిపార్ట్‌మెంట్‌లో అసలు ఎవరి మాట నడుస్తోంది? రూల్స్ ప్రకారం వ్యవస్థ నడుస్తోందా? లేక మొత్తం వ్యవస్థ ఒకే అధికారి కంట్రోల్‌లోకి వెళ్లిందా? పోర్టు వర్గాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. ఆ చర్చలో పదేపదే వినిపిస్తున్న పేరు కాకుండా ఒకే పిలుపు– 'అమ్మ'

### సీనియర్‌ను రానివ్వకుండా... టోటల్ కంట్రోల్?

కమర్షియల్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అధికారి ప్రత్యక్షంగా వ్యవహారాల్లోకి రాకుండా, కీలకమైన నిర్ణయాలన్నీ తన కంట్రోల్‌లోనే ఉండేలా 'అమ్మ' వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ ఫైల్ ముందుకు వెళ్లాలి? ఏది పెండింగ్‌లో ఉండాలి? ఎవరికి ముందుగా అప్రూవల్ రావాలి? ఎవరు వెయిట్ చేయాలి? ఏ వెసల్‌కు బెర్త్ ఇవ్వాలి? అన్న విషయాల్లో ఒకే వ్యక్తి ప్రభావం ఎంత ఉందన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. సీనియర్ అధికారులకు పూర్తి సమాచారం వెళ్తోందా? లేక కమర్షియల్‌లోనే కథ ముగుస్తోందా?

### ప్రతి వెసల్‌కు ఒక 'రేటు' ఫిక్స్ చేశారా?

పోర్టుకు వచ్చే ప్రతి కార్గో వెసల్‌కు బెర్త్ ఇవ్వడానికి ఒక అనధికారిక రేటు ఫిక్స్ చేశారన్న సమాచారం కొన్ని వర్గాల నుంచి వినిపిస్తోంది. నిజంగా అలాంటి రేటు ఉందా? ఉంటే ఎవరు నిర్ణయిస్తున్నారు? ఏజెంట్‌తో ఎవరు మాట్లాడుతున్నారు? పేమెంట్ ఎక్కడ జరుగుతోంది? బెర్తింగ్ ప్రోగ్రామ్‌కు ముందు డీల్ జరుగుతోందా? లేక బెర్త్ వచ్చిన తర్వాత మొదలవుతోందా? వెసల్ బెర్తింగ్ రికార్డులు, ఏజెంట్ కమ్యూనికేషన్, ఫైల్ మూవ్‌మెంట్ బయటకు వస్తే నిజం తేలుతుంది.

### "పైవారికి వాటా పంపిస్తా" అంటున్నారా?

"నాకు మాత్రమే కాదు... పైవారికి ఎవరి వాటా వారికి పంపిస్తా" అన్న తరహాలో బహిరంగంగా మాట్లాడుతున్నారన్న సమాచారం. అసలు ఆ 'పైవారు' ఎవరు? నిజంగానే ఎవరికైనా వాటాలు వెళు తున్నాయా? లేక పై అధికారుల పేర్లు చెప్పి ఏజెంట్లను భయపెడుతున్నారా? ఈ ఆరోపణ నిజమైతే విచారణ 'అమ్మ' దగ్గర ఆగకూడదు. డబ్బు వెళ్లే చివరి పాయింట్ వరకు వెళ్లాలి.

### డబ్బులు ఇస్తే బెర్త్... లేకపోతే యాంకరేజ్?

వెసల్ బెర్త్ మీదకు వచ్చిన తర్వాత మరో రకం ఒత్తిడి మొదలవుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. "పని సరిగ్గా జరగడం లేదు." "కార్గో హ్యాండ్లింగ్ స్లోగా ఉంది." "పర్ఫార్మెన్స్ బాగోలేదు." అంటూ ఏజెంట్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారట. అక్కడే అసలు ప్రశ్న. డబ్బులు ఇస్తే అదే వెసల్ బెర్త్‌పై కొనసాగుతుందా?

డబ్బులు ఇవ్వకపోతే : "యాంకరేజ్‌కు షిఫ్ట్ చేయండి" అనే ఆదేశం వస్తుందా? ఎందుకంటే ఒక వెసల్‌ను బెర్త్ నుంచి యాంకరేజ్‌కు పంపడం వల్ల షిప్పింగ్ కంపెనీకి సమయం, ఇంధనం, నిర్వహణ ఖర్చులు భారీగా పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ఈ విషయంలో వెసల్ పర్ఫార్మెన్స్ రిపోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ వివరాలు, షిఫ్టింగ్ ఆర్డర్లు, యాంకరేజ్ రికార్డులు, ఏజెంట్ కంప్లైంట్లు, బయటకు రావాలి. డబ్బు ఇచ్చిన వెసల్‌కు ఒక రూల్... ఇవ్వని వెసల్‌కు మరో రూల్ అమలవుతోందా? అన్నది తేలాలి.

**'అమ్మ' సంతకం కోసం పడిగాపులా? :** కమర్షియల్‌లో సంతకం కోసం ఏజెంట్లు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఫైల్ కంప్లీట్. డాక్యుమెంట్స్ కంప్లీట్. ఆన్‌లైన్ అప్లికేషన్ కంప్లీట్. అయినా---

**'అమ్మ'ను పర్సనల్‌గా కలవకపోతే అప్రూవల్ రాదా? :** అదే ఇప్పుడు ఏజెంట్ల ప్రశ్న. ఆన్‌లైన్ సిస్టమ్ ఉంటే పర్సనల్ విజిట్ ఎందుకు? పర్సనల్ విజిట్ తప్పనిసరి అయితే ఆన్‌లైన్ సిస్టమ్ ఎందుకు?

**జూనియర్ స్టాఫ్ కూడా 'అమ్మ' సొంత పనులకా? :** కిందిస్థాయి ఉద్యోగులను కూడా అధికారిక డ్యూటీలకు కాకుండా వ్యక్తిగత పనులకు ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరిని? ఏ పనికి? ఎన్ని సార్లు? డ్యూటీ టైమ్‌లోనా? పోర్టు వెహికల్స్ ఉపయోగించారా? దీనికి సమాధానం చెప్పేది--- అటెండెన్స్ రికార్డు, డ్యూటీ రోస్టర్, వెహికల్ లాగ్ బుక్, గేట్ ఎంట్రీ, సీసీటీవీ ఫుటేజ్. రికార్డులు ఓపెన్ చేస్తే నిజం బయటపడుతుంది.

**'గ్రీన్ ఎనర్జీ'... అసలు కథేంటి? :** కమర్షియల్‌లో ఇప్పుడు మరో పేరు బలంగా వినిపిస్తోంది, 'గ్రీన్ ఎనర్జీ' గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన అసలు వ్యవహారం ఏమిటి? ఏ కంపెనీ? ఏ ప్రాజెక్ట్? ఎవరు ప్రపోజ్ చేశారు? ఎవరు రికమెండ్ చేశారు? ఎవరు అప్రూవ్ చేశారు? కమర్షియల్ డిపార్ట్‌మెంట్ పాత్ర ఎంత? ఏదైనా ప్రత్యేక ప్రయోజనం కల్పించారా? ఈ ఫైల్ బయటకు వస్తే 'గ్రీన్ ఎనర్జీ' వెనుక గ్రీన్ సిగ్నల్ ఎవరిదో తెలుస్తుంది.

**ఏజెంట్లపై ప్రెజర్ ఎందుకు? :** షిప్పింగ్ ఏజెంట్లు బహిరంగంగా మాట్లాడటానికి ఎందుకు భయపడుతున్నారు? ఈరోజు మాట్లాడితే రేపు వచ్చే వెసల్‌కు ఇబ్బంది వస్తుందన్న భయమా? బెర్త్ ఆలస్యమవుతుందా? అప్రూవల్ ఆగుతుందా? యాంకరేజ్‌కు పంపిస్తారన్న భయమా? అందుకే ఏజెంట్ల నుంచి కాన్ఫిడెన్షియల్ స్టేట్‌మెంట్స్ తీసుకుంటే అసలు విషయం బయటపడే అవకాశం ఉంది.

**విజిలెన్స్ ఉందా... ఉన్నా ఉపయోగం లేదా? :** పోర్టులో విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఉంది. కానీ--- ఫోన్ చేస్తే స్పందన ఉందా? మెయిల్ చేస్తే రిప్లై వస్తుందా? కంప్లైంట్ ఇస్తే అక్నాలెడ్జ్‌మెంట్ వస్తుందా? కంప్లైంట్‌పై యాక్షన్ తీసు కుంటున్నారా? లేక విజిలెన్స్ పేరు బోర్డుకే పరిమితమైందా? విజిలెన్స్ ఫోన్, మెయిల్ రెండూ పనిచేయడం లేదన్న ఆరోపణలపై పోర్టు యాజమాన్యం వెంటనే స్పందించాలి.

**గతంలో సీబీఐ రైడ్ జరిగినా మార్పు లేదా? :** 'అమ్మ'పై గతంలో సీబీఐ రైడ్ జరిగిందన్న ప్రచారం కూడా పోర్టు వర్గాల్లో వినిపిస్తోంది. ఇది నిజమా? నిజమైతే– ఏ కేసు? ఏ సంవత్సరం? ఏ ఆరోపణ? ఏం స్వాధీనం చేసుకున్నారు? కేసు పరిస్థితి ఏమిటి? డిపార్ట్‌మెంటల్ యాక్షన్ జరిగిందా? తిరిగి కీలకమైన కమర్షియల్ పోస్టింగ్ ఎలా వచ్చింది? సీబీఐ రైడ్ జరిగిందన్న సమాచారం నిజమైతే పూర్తి రికార్డు ప్రజల ముందుకు రావాలి.

**అసలు నిజం తేలాలంటే ఈ రికార్డులు చాలు :** బెర్తింగ్ ప్రోగ్రామ్, వెసల్ అరైవల్ రికార్డు, బెర్త్ అలాట్మెంట్ వివరాలు ,వెసల్ పర్ఫార్మెన్స్ రిపోర్టులు , కార్గో హ్యాండ్లింగ్ రికార్డులు , యాంకరేజ్ షిఫ్టింగ్ ఆర్డర్లు, ఏజెంట్ కమ్యూనికేషన్ , ఫైల్ మూవ్‌మెంట్, అప్రూవల్ టైమింగ్స్ , విజిటర్ రిజిస్టర్, సీసీటీవీ ఫుటేజ్, విజిలెన్స్ కంప్లైంట్ రిజిస్టర్, ఇవి ఓపెన్ చేస్తే– ఎవరు నిజం చెబుతున్నారు? ఎవరు అబద్ధం చెబుతున్నారు? ఎవరి వెనుక ఎవరు ఉన్నారు? అన్నది బయటపడుతుంది.

**చివరికి ఒకటే ప్రశ్న... :** కమర్షియల్ డిపార్ట్‌మెంట్‌లో రూల్స్ నడుస్తున్నాయా? లేక 'అమ్మ' రూల్ నడుస్తోందా? బెర్త్‌కు రేటు ఉందా? యాంకరేజ్‌ను బెదిరింపుగా వాడుతున్నారా? ఏజెంట్ల నుంచి వసూళ్లు జరుగుతున్నాయా? పైవారి పేర్లు ఎందుకు వినిపిస్తున్నాయి? సీనియర్ అధికారులకు అసలు విషయం తెలుసా? విజిలెన్స్ ఎందుకు స్పందించడం లేదు? ఈ ప్రశ్నలకు పోర్టు ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిందే.

**ఎపిసోడ్--3లో...**

'అమ్మ' వెనుక ఉన్నది ఎవరు? బెర్త్ నుంచి యాంకరేజ్‌కు వెళ్లిన వెసల్స్ కథేంటి? ఏజెంట్ల వద్ద ఉన్న ఆధారాలేంటి? 'గ్రీన్ ఎనర్జీ' ఫైల్‌లో ఎవరి సంతకాలు? పైవారి వాటా ఆరోపణ ఎక్కడికి చేరుతుంది? విజిలెన్స్ రికార్డులు ఏం చెబుతున్నాయి? అమ్మ గారి మరిన్ని బాగోతాలు పెన్ పవర్ పాఠకులకోసం ... వచ్చే సంచికలో ..

# ఏపీలో 'తల్లికి వందనం'.. రెండో విడతకు రంగం సిద్ధం

- మొదటి పేజి తరువాయి

వెంటనే నిధులను విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విడతలో భాగంగా అర్హులైన సుమారు 3.29 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ. 13,000 చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ జాబితాలో ఉన్నారు. వీరితో పాటు, గతంలో సాంకేతిక కారణాలు, ఇతర మార్పుల వల్ల డబ్బులు అందని వారికి కూడా ఈ విడతలో నిధులు అందించనున్నారు.

అధికారులు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితాను సిద్ధం చేశారు. నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్‌కు ఆర్థిక శాఖ కూడా ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఈ ఫైల్ సీఎంవో వద్ద తుది ఆమోదం కోసం ఉంది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి లభించిన వెంటనే, ఒకటి రెండు వారాల్లో లేదా వచ్చే వారంలోనే నిధులు జమ అయ్యే

అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో, లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ అయ్యిందా లేదా, ఈ-కేవైసీ పూర్తయిందా అనే వివరాలను సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థి, తల్లి ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్సీ కోడ్ వంటివి సరిగ్గా ఉంటే నిధులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో జమ అవుతాయని వారు స్పష్టం చేశారు.

# 3డీ ప్రింటింగ్ తో పేదల ఇళ్లు..

## చంద్రబాబు సర్కారు వినూత్న ముందడుగు

- మొదటి పేజి తరువాయి

శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆదివారం శంకుస్థాపన చేశారు.

### దేశానికే ఆదర్శం 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ

ఈ గృహ నిర్మాణ యజ్ఞంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ. దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ఈ సాంకేతికతను వినియోగిస్తున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీబీఆర్ఐ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం బుర్రిపాలెంలో రూ.14 కోట్ల వ్యయంతో 177 ఇళ్లను పైలట్ ప్రాజెక్టుగా నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్‌లకు అధికారులు టెక్నాలజీ గురించి వివరించారు. ఈ విధానంలో కేవలం 10 రోజుల్లోనే ఒక ఇంటి నిర్మాణం పూర్తి చేయవచ్చని, ఇది ఎంతో పటిష్టంగా ఉంటుందని తెలిపారు. ఈ ఇళ్లలో బయటి వాతావరణంతో పోలిస్తే ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని, ఇది పేదలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో చేపడుతున్న ఈ 3డీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు.

### 9 లక్షల ఇళ్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేదలకు సొంతిల్లు వారి ఆత్మగౌరవాన్ని పెంచుతుందని, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి సాధారణ కోటా కింద 75 వేల ఇళ్లు మాత్రమే ఉండగా, తన విజ్ఞప్తి మేరకు కేంద్రం 3 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని చెప్పారు. ఈ 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలోపే మరో 3 లక్షలు, వచ్చే ఏడాది ఇంకో 3 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని, మొత్తంగా 9 లక్షల ఇళ్లకు కేంద్రం సహకరిస్తోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల ఇళ్లను రద్దు చేశారని, నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో స్థలాలు ఇచ్చి పేదలను మోసం చేశారని విమర్శించారు.

షైనింగ్ ఆంధ్రాగా ఏపీ: శివరాజ్‌సింగ్ చౌహాన్

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఇక "షైనింగ్ ఆంధ్రా, అడ్వాన్స్‌డ్ ఆంధ్రా, అచీవింగ్ ఆంధ్రా"గా మారబోతోందని కొనియాడారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న చంద్రబాబు సంకల్పం గొప్పదని ప్రశంసించారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తున్నారని, రాష్ట్రంలోని అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు సుఖంగా ఉండాలనే విధానంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్.. ఒక లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి, వారికి నూతన వస్త్రాలు అందించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. వేదికపై లక్ష్మీ అనే మహిళకు ఇంటి పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జైరాం.. మీరింత తొందరపడతారని

# నేను అనుకోలేదు

- మొదటి పేజి తరువాయి

నేను అనుకోలేదు. అక్కడ ఉన్నది టీడీపీ, జనసేన కార్యకర్తలు. తమ నాయకులైన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లతో మాట్లాడాలని వారు ఉత్సాహం చూపారు. కార్యక్రమం తర్వాత బయటకు వచ్చి మాట్లాడతారని గౌరవ ముఖ్యమంత్రి వారికి చెప్పారు. అక్కడ జరిగింది అంతే" అని ఆమె తన పోస్టులో ఘాటుగా బదులిచ్చారు. ఓ చిన్న విషయాన్ని వక్రీకరించి తప్పుడు ప్రచారం చేయడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.

### అసలేం జరిగిందంటే..

ఇటీవల అన్నమయ్య జిల్లా మదనపల్లెలో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తుండగా, సభకు హాజరైన కొందరు యువకులు తమ నాయకులను చూడాలనే ఉత్సాహంతో కేకలు వేశారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కలుగజేసుకుని, కార్యక్రమం ముగిశాక నాయకులు అందరితో మాట్లాడతారని చెప్పి వారిని శాంతపరిచారు.

అయితే, ఈ ఘటనకు సంబంధించిన వీడియోను సులేమాన్ ఖాన్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ, 'మొదట ఉద్యోగాలు ఇవ్వండి' అంటూ సభలోని వారు నినాదాలు చేశారని తప్పుడు సమాచారాన్ని జతచేశారు. ఈ పోస్టును జైరాం రమేశ్ రీపోస్ట్ చేస్తూ, "ప్రజల్లో ఎంత ఆగ్రహం ఉందో ఆర్థిక మంత్రి స్వయంగా చూస్తున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని ప్రజలను నిశ్శబ్దంగా మార్చాల్సి వచ్చింది" అని వ్యాఖ్యానించారు. జైరాం రమేశ్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఎవరో పెట్టిన తప్పుడు పోస్టు ఆధారంగా వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు. సభలో కనిపించింది ప్రజాగ్రహం కాదని, తమ నాయకుల పట్ల ప్రజలు, కార్యకర్తలు చూపిన ఉత్సాహం అని వారు స్పష్టం చేశారు. ఈ ఘటనతో ఏపీలోని ఓ కార్యక్రమం చుట్టూ జాతీయ స్థాయిలో సోషల్ మీడియా వేదికగా రాజకీయ మాటల యుద్ధం రాజుకుంది.

## విమానాన్ని కూల్చేయాలనుకున్నా: ఫ్లైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం

ఫ్లైదుబాయ్ విమానం హైజాక్ యత్నం కేసులో నిందితుడైన కోపైలట్ హామామ్ అల్-హామామీ విచారణలో సంచలన విషయాలు వెల్లడించాడు. ఉద్దేశపూర్వకంగానే విమానాన్ని కూల్చివేయాలని ప్రయత్నించానని అంగీకరించాడు. చావంటే తనకు ఏమాత్రం భయం లేదని దర్యాప్తు అధికారులతో స్పష్టం చేశాడు. ఇజ్రాయెల్‌కు వెళ్తున్న ఎఫ్ జెడ్ 1073 విమానంలో పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి, ఆ తర్వాత తన పథకం ప్రకారం దాడికి పాల్పడినట్లు హామామ్ ఒప్పుకున్నాడు. ప్రార్థన చేసుకుంటానని చెప్పి కెప్టెన్ దృష్టి మరల్చి, విమానంలోని గొడ్డలితో దాడికి యత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ ఘటనపై ఇజ్రాయెల్, సౌదీ అరేబియా దర్యాప్తు బృందాలు లోతుగా విచారణ జరుపుతున్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో గానీ, ఇరాన్‌తో గానీ ఏమైనా సంబంధాలున్నాయా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. హామామ్ యూఏఈలో జన్మించాడు. అతడి తండ్రి ఒమన్‌కు, తల్లి సిరియాకు చెందినవారు. ఫ్లైదుబాయ్‌లో చేరడానికి ముందు అతను ఒమన్, సిరియా, మొరాకోలలో నివసించాడు. సిరియాలో ఎక్కువ కాలం నివసించినందున, అక్కడి సుదీర్ఘ అంతర్యుద్ధం సమయంలో అతను ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై (రాడికలైజ్) ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అతని సోషల్ మీడియా ఖాతాల్లో వేలకొద్దీ ఉగ్రవాద సంబంధిత పోస్టులు, సందేశాలను అధికారులు గుర్తించారు. అయితే, ఈ కుట్ర వెనుక ఇంకెవరైనా ఉన్నారా అన్న విషయాన్ని మాత్రం అతను ఇంకా వెల్లడించలేదు. కేసులో విచారణ కొనసాగుతోంది.

## ప్రజలతో మమేకం.. పార్టీతో సమన్వయం.. విజయమే జనసేన సంకల్పం!

### నాయకత్వం బలంగా.. సమన్వయం పటిష్టంగా.. జనసేన విజయమే లక్ష్యంగా

**శ్రీకాళహస్తి ,పెన్ పవర్, అక్టోబరు 04:**
ప్రజాసేవే లక్ష్యంగా, జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమన్వయంతో ముందుకు సాగాలని జనసేన నాయకులు నిర్ణయించారు.
మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ను శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జయప్రకాష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీలోకి నూతన



చేరికలు తదితర అంశాలపై నాదెండ్ల మనోహర్‌తో కొట్టే సాయి ప్రసాద్ విస్తృతంగా చర్చించారు.
ముఖ్యంగా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజల్లో జనసేనపై విశ్వాసాన్ని పెంపొందించడం, నాయకులుకార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత పటిష్టం చేయడం వంటి అంశాలపై చర్చించారు. పార్టీ అధిష్టానం సూచనలు, విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నిర్ణయించారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామం, ప్రతి మండలంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజలతో మరింత మమేకం కావాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ, అభివృద్ధి, పారదర్శక పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.
ప్రజాసేవే పరమావధిగా.. పార్టీ బలోపేతమే ధ్యేయంగా.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన విజయమే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

## శ్రీకాళహస్తిలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్‌కు ఘన స్వాగతం

### – డుమ్ము రాయల్ ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం.. శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనం

**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 04:**
జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కుసుంపూడి శ్రీనివాస్ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన సందర్భంగా జనసేన నాయకులు కుప్పాల వెంకటేష్ (డుమ్ము రాయల్) ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు శ్రీనివాస్‌కు సాదరంగా స్వాగతం పలికి ఆత్మీయంగా కలుసుకున్నారు.
అనంతరం డుమ్ము రాయల్ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌కు శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం



అనంతరం ఆలయ వేద పండితులచే ఆయనకు వేద ఆశీర్వచనాలు అందించారు. పుణ్యక్షేత్రంలో స్వామివారి దర్శనం చేసుకోవడం పట్ల శ్రీనివాస్ ఆధ్యాత్మికంగా ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రత్యేకతను చాటే ప్రసిద్ధ పాలకోవాను శ్రీనివాస్‌కు అందజేసి, డుమ్ము రాయల్ ఆత్మీయంగా సత్కరించారు. జనసేన నాయకుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది.కార్యక్రమంలో జనసేన నాయకులు గరిక సురేష్, చింతా వెంకటరమణ యాదవ్, దినేష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో వ్యవసాయ భూమికే మరింత విలువ

### సొంత భూమి ఉంటే ఆహార భద్రతతో పాటు ఆర్థిక భరోసా : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి యం. సుబ్బయ్య



**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,అక్టోబర్ 04:**
రానున్న పదేళ్లలో వ్యవసాయ భూమి ఉన్న కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు ఆర్థికంగా కొంత స్థిరత్వం లభించే అవకాశాలు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు యం. సుబ్బయ్య పేర్కొన్నారు. పెరుగుతున్న టెక్నాలజీ, మారుతున్న ఉద్యోగ పరిస్థితులు, పట్టణ జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు భవిష్యత్ అవసరాలపై ముందుగానే ఆలోచించాలని సూచించారు.
ప్రస్తుతం నగరాల్లో సంపాదిస్తున్న ప్రతి రూపాయిని ఖర్చు చేయడం కంటే, వీలైనంత పొదుపు చేసి గ్రామీణ ప్రాంతాల్లో నీటి వసతి ఉన్న చోట కొంత వ్యవసాయ భూమిని కొనుగోలు చేసే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. భూమి నగరానికి ఎంత దూరంలో ఉంది, ప్రస్తుతం దాని ధర ఎంత తక్కువగా ఉంది, అభివృద్ధి ప్రాంతాలకు ఎంత దూరంలో ఉందనే అంశాల కంటే భవిష్యత్‌లో కుటుంబానికి ఉపయోగపడే ఆస్తిగా దానిని చూడాల్సిన అవసరం ఉందని తెలిపారు.
ఉద్యోగ భద్రత శాశ్వతం కాదు.. ప్రత్యామ్నాయ భరోసా అవసరం
ప్రస్తుత కాలంలో నగరాల్లో ఉద్యోగాలు, ఆదాయ మార్గాలు ఉన్నప్పటికీ భవిష్యత్‌లో ఇదే ఉద్యోగం, ఇదే ఆదాయం కొనసాగుతుందనే హామీ ఉండదని సుబ్బయ్య పేర్కొన్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా నగరాల్లో అధిక జీవన వ్యయాలను భరించడం కుటుంబాలకు భారంగా మారే అవకాశం ఉందన్నారు.
గ్రామాల్లో భూమి ఉంటే అవసరానికి అనుగుణంగా ఆహార ధాన్యాలు, కూరగాయలు, పండ్లు పండించుకోవడంతో పాటు కుటుంబానికి ఆహార భద్రతను కల్పించుకోవచ్చని చెప్పారు. ఆరోగ్యంగా ఉంటే ప్రశాంతమైన వాతావరణంలో గ్రామీణ ప్రాంతాల్లోనూ సంతోషంగా జీవించవచ్చని అభిప్రాయపడ్డారు.
కోట్ల విలువైన ఫ్లాట్ కంటే సొంత గ్రామంలో ఇల్లు
మెట్రో నగరాల్లో కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్, ట్రిపుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కొనుగోలు చేయడం కంటే, గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న స్థలంలో సౌకర్యవంతమైన ఇల్లు నిర్మించుకోవడం దీర్ఘకాలంలో కుటుంబానికి ఉపయోగకరంగా ఉండొచ్చని సుబ్బయ్య సూచించారు.
వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరుగుతున్న నేపథ్యంలో స్వయంగా వ్యవసాయం చేయలేని వారు కూడా యంత్రాల సహాయంతో సాగు చేయించుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని భూమి, ఆరోగ్యం, పొదుపు, ఆహార భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.
పట్టణ జీవనంలో పెరుగుతున్న ట్రాఫిక్, కాలుష్యం, అధిక ఖర్చులు, ఒత్తిడితో కూడిన జీవనశైలిని మాత్రమే జీవితానికి ప్రమాణంగా భావించకుండా, ప్రశాంతమైన గ్రామీణ జీవన విధానాన్ని కూడా పరిశీలించాలని యం. సుబ్బయ్య పిలుపునిచ్చారు.

## మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందిమైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హుస్సేనాపురంలో రూ.1.50 కోట్లతో నిర్మించిన 'నారావారి షాదీఖానా' ప్రారంభం**
**ఓర్వకల్లు, నన్నూరు గ్రామాల్లో షాదీఖానాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ**

**ఓర్వకల్లు పెన్ పవర్ అక్టోబర్ 04:**
రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. ఓర్వకల్లు మండలం హుస్సేనాపురం గ్రామంలో రూ. 1.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 'నారావారి షాదీఖానా' భవనాన్ని ఆదివారం వారు ఘనంగా ప్రారంభించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ



ప్రారంభోత్సవంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి లు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు శుభకార్యాలు, వివాహాలు జరుపుకోవడానికి వీలుగా సకల వసతులతో ఈ షాదీఖానాను నిర్మించినట్లు తెలిపారు. ఈ భవనం అన్ని వర్గాల ప్రజల వివాహాలు, శుభకార్యాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు . నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఓర్వకల్లు, నన్నూరు గ్రామాల్లో కూడా షాదీఖానాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు (ఎస్టిమేట్లు) సిద్ధం చేసి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా నిర్మాణాలకు త్వరితగతిన నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే హుస్సేనాపురం మసీదు నిర్మాణం, పునర్నిర్మాణ పనులకు సంబంధించి కూడా సమగ్ర ఎస్టిమేట్‌లు పంపాలని సూచించారు. మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అబ్దుల్ అజీజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఒకటవ పట్టణ సీఐ సీతారాం

**నెల్లూరు అక్టోబర్ 4 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**
నెల్లూరు ఒకటవ పట్టణ సీఐగా నూతనంగా నియమితులైన సీతారాం, హరనాథపురంలోని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా సీఐ సీతారాంకు అబ్దుల్ అజీజ్ శుభాకాంక్షలు తెలియజేశారు.
ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అబ్దుల్ అజీజ్ సూచించారు.

# పెన్ పవర్

## రాయలసీమ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

## జనసేనలోకి 30 మంది గిరిజనులు, మహిళలు

### పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన కొట్టే సాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి,పెన్ పవర్, అక్టోబర్ 04:**
జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై సుమారు 30 మంది గిరిజనులు, మహిళలు జనసేన పార్టీలో చేరారు. చందమామల కోటయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం పట్ల పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజనుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.
జనసేన పార్టీ నాయకులు జయప్రకాష్ మాట్లాడుతూ.. గిరిజనుల సమస్యలపై పవన్ కళ్యాణ్‌కు ఉన్న ప్రత్యేక శ్రద్ధకు అరకు వంటి గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఆయన చూపుతున్న దృష్టి నిదర్శనమన్నారు. రహదారి సదుపాయాలు లేని మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవల కోసం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్, విద్య, వైద్య సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గిరిజనుల



జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చని తెలిపారు.
జనసేన నాయకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. జనసేన పార్టీపై నమ్మకంతో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నామని అన్నారు. కొత్తగా చేరిన వారు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు స్థానిక సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీలో ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం ఉంటుందని, ఐక్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్, మహేష్, పసుపులేటి నవీన్, ఢిల్లీ బాబు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పవన్ కళ్యాణ్ తెగింపు , రేపటి యువత భవిత కోసం చేసిన వ్యూహం రాష్ట్ర దిశాదశను మారుస్తూ, నేడు కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో కోట్ల పెట్టుబడుల సాధించే విశ్వాసానికి సాకారంగా నిలుస్తున్నాయి.





**నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మీ మద్దతు పలకండి.**
**కిషోర్ గునుకుల విజయలక్ష్మి గునుకుల జనసేన**

**నెల్లూరు అక్టోబర్ 4 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**
నెల్లూరు 21(16)వ డివిజన్ లో జనసేనకూటమి విస్తృత ప్రచారం..
పేద పిల్లలకు ఉచిత కార్పొరేట్ విద్య, ఆటపాటలకు పార్కులు, క్రీడలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో పొంగూరు నారాయణ చారిత్రాత్మక శ్రమ చేస్తున్నారు...
పెట్టుబడులు రావాలి, రాష్ట్రం అభివృద్ధి చెందాలి, భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు సాగుతున్న చంద్రబాబు నాయుడు .
దేశానికి గర్వకారణంగా పరిపాలన అందిస్తూ, సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి సకాలంలో నిధులు అందిస్తూ, అభివృద్ధికి అండగా నిలుస్తూ, నమ్మకమంటే ఇదేనని చూపిస్తున్న నరేంద్ర మోదీ .
నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో లి21వ డివిజన్ (పాత 16వ డివిజన్)లిలో జనసేన నాయకులు కిషోర్ గునుకుల, విజయలక్ష్మి గునుకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం కొనసాగింది.
ఆదిత్య నగర్ ఏరియా పరిసరాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకుని, స్థానిక సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ అంశాలపై వివరించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జనసేనాని పవన్ కళ్యాణ్



నాయకత్వంలో యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, పెట్టుబడులపై దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు.
పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో విద్య, పార్కులు, క్రీడా సదుపాయాలు మరియు నగర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని నాయకులు తెలిపారు.
కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి మద్దతుగా, కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.
ప్రచారంలో జనసేన నాయకులు కిషోర్ గునుకుల, విజయలక్ష్మి గునుకుల, ప్రశాంత్ గౌడ్, కృష్ణమోహన్ రెడ్డి, కుమారి, ప్రవల్లిక, విజయ, కృష్ణవేణి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 81 మంది సభ్యులతో రాష్ట్ర కమిటీ ఎన్నిక



**- అధ్యక్షుడిగా సత్తు అంకయ్య.. ప్రధాన కార్యదర్శిగా ఎన్. మాధవరావు**
**- కోశాధికారిగా ఎస్. రమేష్ ఏకగ్రీవ ఎన్నిక**

**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 04:**
81 మంది సభ్యులతో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా సత్తు అంకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎన్. మాధవరావు, కోశాధికారిగా ఎస్. రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
మహాసభలో సభ్యులు నూతన కమిటీపై విశ్వాసం వ్యక్తం చేస్తూ



ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సంఘం మరింత బలోపేతం కావడంతో పాటు, సభ్యుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులకు మహాసభ ప్రతినిధులు, సభ్యులు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ సభ్యుల సహకారంతో సంస్థ అభివృద్ధికి, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# శ్రీ సిటీ బాయిలర్ పేలుడు ఘటన తీవ్ర విషాదకరం-మాచర్ల లోహిత్

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి: మాచర్ల లోహిత్






**సూళ్లూరుపేట, పెన్ పవర్, అక్టోబర్ 04**

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం శ్రీ సిటీలోని టిల్ హెల్త్‌కేర్ పరిశ్రమలో బాయిలర్ పేలుడులో ఐదుగురు కార్మికులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని జనసేన పార్టీ నాయకులు మాచర్ల లోహిత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు గాయపడటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మాచర్ల లోహిత్ మాట్లాడుతూ, "కార్మికుల మృతి ఎంతో బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, పరిశ్రమ యాజమాన్యం అండగా నిలవాలి" అని పేర్కొన్నారు.

ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని ఆయన కోరారు. అలాగే ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, పరిశ్రమల్లో కార్మికుల భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి పారిశ్రామిక ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు నిరంతరం భద్రతా తనిఖీలు నిర్వహించాలని ఆయన కోరారు.

# చిన్న మస్తాన్ కుటుంబానికి అండగా ఉంటాం...

## మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి: నూకతోటి రాజేష్...





**సూళ్లూరుపేట, పెన్ పవర్, అక్టోబర్ 04**

శ్రీసిటీలోని టీఐఎల్ హెల్త్‌కేర్ పరిశ్రమలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన సత్యవేడు మండలం చెరివి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చిన్న మస్తాన్ భౌతికకాయానికి సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరఫున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ.. ప్రమాదంలో కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధిత కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.50 లక్షల పరిహారంతో పాటు మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో విశాఖపట్నంలో జరిగిన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.కోటి పరిహారం అందించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

భవిష్యత్తులో ఇలాంటి ఘోర ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం, శ్రీసిటీ యాజమాన్యం పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాజేష్ కోరారు.

కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బీరేంద్ర వర్మ, భానుప్రకాష్ రెడ్డి, రామయ్య, శరవణ, సురేష్, పళని, మోహన్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సిటీలో ప్రమాదంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ..



**సూళ్లూరుపేట, పెన్ పవర్, అక్టోబర్ 04**

శ్రీ సిటీ సెజ్‌లోని టిల్ హెల్తకేర్ పరిశ్రమలో జరిగిన బాయిలర్ పేలుడు ప్రమాదంలో తడ మండలంలోని తడకు చెందిన తన్నీరు వాసు మృతి చెందడం అత్యంత బాధాకరంఅని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు.ఆదివారం తడలోని వారి నివాసానికి వెళ్లి తన్నీరు వాసు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను.వాసు ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని లోటును తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# వరకవిపూడిలో వైసీపీకి బిగ్ షాక్





- వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 180 కుటుంబాలు
- కాలనీలు కాలనీలు టీడీపీలో చేరిక
- మొదట వరకవిపూడి నుంచి అల్లీపురంలోని సోమిరెడ్డి నివాసం వరకు మోటారు సైకిళ్ల ర్యాలీ
- టీపీ గూడూరు సొసైటీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు అక్టోబర్ 4 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి 180 కుటుంబాల వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉంది

25 కుటుంబాలు ఉన్న అరుంధతీయ కాలనీ నుంచి 21 కుటుంబాలు టీడీపీలో చేరడం శుభపరిణామం

సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరినీ పాత నాయకులు, కార్యకర్తలతో సమానంగా చూసుకునే బాధ్యత నాది

2014లో చంద్రబాబు నాయుడు మూడోసారి సీఎం అయ్యే నాటికి పింఛన్ రూ.200గా ఉండేది..ఆయన దానిని మొదట రూ.1000కి, తర్వాత రూ.2 వేలకు పెంచారు

2014-19 మధ్య రాష్ట్రంలో అభివృద్ధి భారీ ఎత్తున జరిగింది

2024లో చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే పింఛన్ ను రూ.4 వేలకు పెంచారు

దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని అమలు చేస్తున్నారు ఏడు రాష్ట్రాలు కలిపి నెలకు రూ.2750 కోట్లు ఖర్చు పెడుతుంటే, ఒక్క ఏపీలోనే రూ.2725 కోట్లు ఖర్చుపెడుతున్నారుఒక్క పింఛన్ మాత్రమే కాకుండా అన్ని సంక్షేమ పథకాల అమలులోనూ కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తోందితల్లికి వందనం పథకంలో భాగంగా బిడ్డలు ఎంత మంది చదువుకుంటే అంత మందికి లబ్ధి చేకూరుస్తున్నాం

అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ లో భాగంగా రైతులకు ఏడాదికి రూ.20 వేలు చొప్పున అందిస్తున్నాం

స్త్రీశక్తి పథకంలో భాగంగా ఆడపడుచులు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సాగిస్తున్నారు దీపం పథకంతో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుకుంటున్నారు

ఇరిగేషన్ శాఖ పరిధిలో అత్యంత పారదర్శకంగా పనులు చేయిస్తున్నాం...పని చేస్తేనే బిల్లులు పెట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం

వైసీపీ పాలనలో పనులు చేయకుండానే ఆఫీసుల్లో కూర్చుని బిల్లులు చేసుకున్నారు..మా ప్రభుత్వంలో అలాంటి దుర్మార్గాలకు అవకాశం ఇవ్వం

గత ప్రభుత్వ హయాంలో భూఅక్రమాలు భారీగా జరిగాయి..

వరకవిపూడి పంచాయతీ పరిధిలో అమాయక రైతుల భూములను పెద్దరెడ్లు కంపెనీలకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు గ్రామంలోని చేపల సొసైటీకి ఏడాదికి రూ.10 లక్షలు ఆదాయం వస్తుంటే గతంలో ఒక్క రూపాయిని పేదలకు చెందకుండా కాజేశారు..ఇప్పుడు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు లబ్ధి చేకూరుతోంది

ఎమ్మెల్యే, మంత్రులుగా వెలగబెట్టిన వారి నుంచి గ్రామస్థాయి నాయకుల వరకూ పోటీలు పడి భూఅక్రమాలకు పాల్పడ్డారు

ప్రజలు ఇవన్నీ గమనించి తిరుగుబాటు చేసే పరిస్థితి రావడం శుభపరిణామం...

వైసీపీనేతల అక్రమాలు, దోపిడీపై విసిగిపోయి ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఆత్మీయ స్వాగతం పలుకుతున్నాటీడీపీలో చేరిన వారిలో చౌకచర్ల శేషారెడ్డి, వేళ్లపాళెం ధ్రువకుమార్ రెడ్డి, దయాకర్ రెడ్డి, శేషారెడ్డి, దువ్వూరు సుధీర్ రెడ్డి, తాళ్లూరు తిరుపతి, ఆలూరు వెంకటసుబ్బయ్య, తాళ్లూరు రామ్మూర్తి, రాజయ్య, ఆమారి భాస్కర్, కోవూరు కోటేశ్వరరావు, షేక్ జిలానీ బాషా, షేక్ షఫి, సుబాని, నడవళ్ల వెంకటేశ్వర్లు, ఆమారి శ్రీవివాసులు, సుబ్బారావు తదితరులు

# నాయి బ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యం

**సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో కోట చంద్రశేఖర్ చొరవ**

**బొజ్జల సుధీర్‌రెడ్డి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**



**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 04:**

నాయి బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ కన్వీనర్ కోట చంద్రశేఖర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నాయి బ్రాహ్మణ కుటుంబాలతో క్షేత్రస్థాయిలో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, వాటిని ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు పేర్కొన్నారు.

**వృత్తి పరిరక్షణకు ప్రాధాన్యం**

నాయి బ్రాహ్మణుల సంప్రదాయ వృత్తి పరిరక్షణతో పాటు ఆర్థికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య తదితర అంశాలకు ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అవగాహన కల్పించడంతో పాటు, పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**బొజ్జల సుధీర్‌రెడ్డి సహకారంతో..**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని చంద్రశేఖర్ తెలిపారు. నాయి బ్రాహ్మణుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైన మేరకు వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

**సమస్యల పరిష్కారమే ధ్యేయంగా..**

తిరుపతి పార్లమెంట్ పరిధిలోని నాయి బ్రాహ్మణులతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నట్లు కోట చంద్రశేఖర్ తెలిపారు. వృత్తిపరమైన ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు, యువత ఉపాధి, విద్య తదితర అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అవకాశాలు అర్హులకు చేరేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు, సమాజ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని కోట చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

# పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పటిష్ఠం చేయాలి

**వరుస ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడంలో అధికారులు విఫలం**

**మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలి**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య**







**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 04:**

జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలను అరికట్టడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. శ్రీసిటీలోని టిల్ హెల్త్ కేర్ పరిశ్రమలో శనివారం చోటుచేసుకున్న ఘోర ప్రమాదాన్ని నిరసిస్తూ ఆదివారం సీఐటీయూ, దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ.. పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించడం యాజమాన్యాలు, ప్రభుత్వ అధికారుల బాధ్యత అని అన్నారు. ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ.కోటి చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

గతంలో అగర్వాల్ స్టీలు, సోమెనీ సుధా, నియోలింక్ తదితర పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల్లో అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోయారని గురవయ్య గుర్తుచేశారు. వరుస ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పరిశ్రమల్లో భద్రతా నిబంధనల అమలుపై అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం ఆందోళనకరమన్నారు.

జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో సమగ్ర భద్రతా తనిఖీలు నిర్వహించి, కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు, శిక్షణ, అత్యవసర భద్రతా ఏర్పాట్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించే యాజమాన్యాలపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణాలను కేవలం పరిహారంతో భర్తీ చేయలేమని, ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే నివారణ చర్యలు చేపట్టడమే ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, కుమార్, అన్వర్ బాషా, సీ.గురవయ్య, అంగన్వాడీ నాయకురాలు రేవతి, క్షేత్ర సహాయకుల సంఘం నాయకులు గురునాధం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పురాతన భవనం.. భక్తుల భద్రతపై ఆందోళన

**హృశ్రీనిలయం (ద్వారకా లాడ్జి)పై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలి**

**తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి: ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పాలూరి వెంకటముని**





**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 04:**

శ్రీకాళహస్తి పట్టణంలోని సూపర్ బజార్ సమీపంలో ఉన్న పురాతన హృశ్రీనిలయం (ద్వారకా లాడ్జి) భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికుల్లో, భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఎంతో కాలం క్రితం నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం భద్రతాపరంగా సమస్యాత్మకంగా మారిందని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు పాలూరి వెంకటముని కోరారు.

ఈ భవనంలో సుమారు ఐదు షాపులు కొనసాగుతున్నాయని, అంతేకాకుండా శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు గదులను అద్దెకు ఇస్తున్నారని తెలిపారు. ప్రతిరోజూ ప్రజలు, వ్యాపారులు, భక్తుల రాకపోకలు ఉండే ప్రాంతంలో భవనం శిథిలావస్థకు చేరడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

పురాతన భవనం కావడంతో నిర్మాణం ఎంతవరకు పటిష్టంగా ఉందో అధికారులు నిపుణులతో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. భవనం పరిస్థితిపై సాంకేతికంగా తనిఖీ నిర్వహించి, ప్రమాదం ఉందని తేలితే ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. భవనం చుట్టుపక్కల ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

శ్రీకాళహస్తి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రానికి దేశ, రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారని, వారి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని పాలూరి వెంకటముని పేర్కొన్నారు. భవన యజమానులు, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిస్థితిని పరిశీలించాలని మున్సిపల్ అధికారులను కోరారు.హృశ్రీనిలయం భవనాన్ని మున్సిపల్ కమిషనర్ స్వయంగా పరిశీలించి, భవనం పటిష్టతపై నిపుణుల ద్వారా నివేదిక తెప్పించి, ప్రజలు మరియు భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు పాలూరి వెంకటముని విజ్ఞప్తి చేశారు.

# పనసకోన కాలువ కబ్జా.. ఎల్ఐసీ కాలనీలో అక్రమ బోర్లు

**కాలువలోనే బోర్లు.. మట్టితో చదును చేసి నిర్మాణాలు?**

**ఆక్రమణలతో కనుమరుగవుతున్న కాలువ..**

**ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్తుల విజ్ఞప్తి**





**తొట్టంబేడు, పెన్ పవర్ ,అక్టోబర్ 04:**

తొట్టంబేడు మండలం, తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని ఎల్ఐసీ కాలనీ మీదుగా వెళుతున్న పనసకోన కాలువ ఆక్రమణకు గురవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలు పెరుగుతున్న కొద్దీ కాలువ క్రమంగా కనుమరుగవుతోందని వారు పేర్కొంటున్నారు.

కబ్జాదారులు ఏకంగా కాలువలోనే బోర్లు వేసి, మట్టితో కాలువను చదును చేసి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో భవిష్యత్తులో కాలువ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ అక్రమాలకు కొందరు కొత్తగా వచ్చిన రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది.వెంటనే స్పందించాలిపనసకోన కాలువను సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే సర్వే చేయించి, కాలువ హద్దులను నిర్ధారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాలువ పరిధిలో జరిగిన ఆక్రమణలను గుర్తించి తొలగించడంతో పాటు, అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్లపై కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాలువకు పూర్వ వైభవం తీసుకువచ్చి, భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# ప్రజా వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నెల్లూరు అక్టోబర్ 4 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

కావలి పట్టణానికి చెందిన ప్రముఖ ప్రజా వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు మృతి పట్ల కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని డాక్టర్ ప్రభాకర్ నాయుడు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ ప్రభాకర్ నాయుడు గారి అకస్మాత్తు మరణం కావలి నియోజకవర్గానికి, ముఖ్యంగా వైద్య రంగానికి తీరని లోటని అన్నారు. "వైద్య రంగంలో ఆయన అందించిన అసమాన సేవలు, పేద ప్రజల పట్ల ఆయన చూపిన ఆత్మీయత, నిరంతరం పరితపించిన మానవత్వం ఎప్పటికీ చిరస్మరణీయం. మాజీ మున్సిపల్ చైర్మన్‌గా కావలి పట్టణాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన విశేష కృషి చేశారు" అని గుర్తుచేసుకున్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఈ తీరని విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు భగవంతుడు ధైర్యాన్ని, మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు...శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం.. వ్యవసాయ రంగానికి మరింత ఊతం

**శ్రీకాళహస్తిలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ పర్యటన**
**పంటల పరిశీలన.. ముక్కంటి దర్శనం.. రైతుల కోసం గోడౌన్లు, వ్యవసాయ పరికరాలపై వినతి**





**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,అక్టోబర్ 04:**
శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వ్యవసాయ, ఉద్యానవన రంగాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు కోరారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, కేంద్ర ఉద్యానవన శాఖ కమిషనర్ ప్రభాత్ కుమార్ నియోజకవర్గంలో పర్యటించారు. వారి వెంట జాయింట్ కలెక్టర్, ఆర్డీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

వేదం పంచాయతీలో పంటల పరిశీలన

పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తి మండలం వేదం పంచాయతీలో రైతు బాలిరెడ్డికి చెందిన సుమారు ఏడెకరాల వ్యవసాయ భూమిని కేంద్ర మంత్రి, ఉద్యానవన శాఖ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ సాగు చేస్తున్న వివిధ రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

స్థానికంగా వివిధ రకాల పంటలు సమృద్ధిగా సాగవుతున్న తీరును మంత్రి పరిశీలించారు. రైతులు అనుసరిస్తున్న సాగు పద్ధతులు, పంటల దిగుబడులు, వ్యవసాయ పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులను అభినందిస్తూ, వ్యవసాయ రంగానికి అవసరమైన సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించారు.

ముక్కంటి స్వామి దర్శనం

అనంతరం కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, కమిషనర్ ప్రభాత్ కుమార్ శ్రీకాళహస్తి ముక్కంటి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

రైతుల కోసం గోడౌన్లు, పరికరాలు మంజూరు చేయాలని వినతి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కుమార్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చంచయ్య నాయుడు కేంద్ర మంత్రికి ప్రత్యేక వినతిపత్రాన్ని అందజేశారు.

నియోజకవర్గంలోని రైతులకు పంటలను భద్రపరుచుకునేందుకు అవసరమైన గోడౌన్ల నిర్మాణం, ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాలను త్వరితగతిన మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు తగిన వసతులు కల్పిస్తే వ్యవసాయ రంగానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.

వినతిపై స్పందించిన కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి సానుకూల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ఖాయం-మంత్రి నారాయణ.

**- బీసీ రిజర్వేషన్లపై సుప్రీం తీర్పు రాగానే ఎన్నికలు**
**- వైసీపీ అడ్డంకులను అధిగమించి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ.**





**నెల్లూరు అక్టోబర్ 4 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఖచ్చితంగా జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఎన్నికలు నిర్వహించకపోతే 16వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి రావాల్సిన సుమారు రూ. 12 వేల కోట్ల నిధులకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.

నెల్లూరు పర్యటనలో మున్సిపల్ ఎన్నికలపై మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే ఆదేశించారని చెప్పారు. అయితే బీసీ రిజర్వేషన్ల అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, తీర్పు వచ్చిన వెంటనే ఎన్నికలకు వెళ్తామని పేర్కొన్నారు. 16వ ఆర్థిక సంఘం కింద రాష్ట్రానికి సుమారు రూ. 12 వేల కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోతే ఆ నిధులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఎన్నికలు జరగకుండా వివిధ రకాల ఆటంకాలు సృష్టిస్తోందని, వాటన్నింటినీ అధిగమించి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు.

23 మున్సిపాలిటీలకు అన్యాయం

గతంలో 23 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించకుండా వైసీపీ ప్రభుత్వం ద్రోహం చేసిందని నారాయణ విమర్శించారు. ఎన్నికలు జరగకపోవడంతో ఆయా మున్సిపాలిటీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం సక్రమంగా అందలేదన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

వార్డుల విభజన, రిజర్వేషన్లు ఈసీ పరిధిలో

వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ ఎన్నికల సంఘం పరిధిలో ఉంటుందని మంత్రి తెలిపారు.

బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన అనంతరం ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందన్నారు.

అక్రమ కేసులు పెట్టి ప్రజలను, ప్రత్యర్థులను బెదిరించే ప్రభుత్వం ఎవరిదో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. విజన్‌తో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలను సైతం విజయవంతంగా పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

# రాష్ట్రంలో డబుల్ ఇంజన్ స్పీడుతో అభివృద్ధి -మంత్రి నారాయణ.

**- నెల్లూరు సిటీ లో రూ.3.1 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం**
**- సచివాలయాలు, రోడ్లు, పార్కులు, గ్రీనరీ పనులకు శంకుస్థాపనలు**
**- వైసిపిది ప్రజాకంటక పాలన-కూటమిది ప్రజా సంక్షేమ పాలన**
**- 2028 కల్లా హామీలన్నీ నెరవేరుస్తా-మంత్రి నారాయణ**







**నెల్లూరు, అక్టోబరు 4 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**
నెల్లూరు నగర అభివృద్ధి పనులల్లో మంత్రి నారాయణ మరింత వేగం పెంచారు. నగరంలోని పలు డివిజన్లలో ఒకే రోజు రూ. 3.1 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. సచివాలయ భవనాలు, సీసీ రోడ్లు, పార్కు ప్రహరీ, గ్రీనరీ తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

11వ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో రూ. కోటితో నిర్మించనున్న సచివాలయ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఇదే ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో హైస్కూల్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. పార్కు స్థలానికి రూ. 30 లక్షలతో కాంపౌండ్‌వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాయపుపాలెం ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన మంత్రి.. పాఠశాలను ఆధునీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. 10వ డివిజన్ ఎన్‌డీఆర్ లేఅవుట్ వద్ద రూ. 70 లక్షలతో నిర్మించనున్న సచివాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. 45వ డివిజన్ మినీబైపాస్‌లో రూ. 80 లక్షలతో చేపట్టనున్న గ్రీనరీ పనులకు శ్రీకారం చుట్టారు. కాపు భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు.

42వ డివిజన్ హుదా మసీదు వద్ద రూ. 18 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఎర్రదర్గా రోడ్డులో రూ. 12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మరో వీధిలోనూ సీసీ రోడ్డు నిర్మించాలని మైనారిటీలు మంత్రి దృష్టికి తీసుకురాగా అక్కడికక్కడే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేశారు.

జేమ్స్ గార్డెన్ వద్ద రోడ్డు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. మంత్రి పర్యటించిన ప్రతి ప్రాంతంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

**డబుల్ ఇంజన్ స్పీడ్‌తో అభివృద్ధి**

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి పనులు డబుల్ ఇంజన్ స్పీడ్‌తో జరుగుతున్నాయని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ. 50 వేల కోట్లు మంజూరు చేశారని తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ల కోసం ప్రభుత్వం రూ. 61 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 12 నాటికి నెల్లూరు నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

**2028 జూన్ 12లోగా హామీలన్నీ పూర్తి**

నెల్లూరు సిటీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపిస్తామని మంత్రి నారాయణ అన్నారు. 2028 జూన్ 12 నాటికి నగర ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని ప్రకటించారు.

విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరానికి నెల్లూరు సిటీలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను వీఆర్సీ తరహాలో ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతామని చెప్పారు. యువనేత నారా లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కార్పొరేషన్ ఎస్ఈ జానీ, అదనపు కమిషనర్ హిమబిందు, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్ కరీముల్లా, టీడీపీ నాయకులు నాగేంద్ర, బాలకృష్ణ, తిరుమలనాయుడు, పోకల రవి, సుజన్, ఖలీల్, మొయినుద్దీన్ తదితర టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఎస్పీ నరసింహమూర్తి



**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,04:**
గూడూరు నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నరసింహమూర్తి గారు స్థానిక శాసనసభ్యులు పాసిం సునీల్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ నూతన డీఎస్పీ నరసింహమూర్తికి శుభాకాంక్షలు తెలియజేశారు. గూడూరు నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ప్రజలకు పోలీసు శాఖకు మధ్య సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజల భద్రతకు పెద్దపీట వేయాలని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు.

# గూడూరు ఒకటో పట్టణ సీఐగా జె.శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ




**- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత సీఐ జె.శ్రీనివాస్**

**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,04:**
గూడూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌సీఐగా జె .శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన గూడూరు రెండవ పట్టణ సీఐగా విధులు నిర్వహించారు. తాజాగాబదిలీఉత్తర్వులు వెలువడటంతో గూడూరు ఒకటో పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాల నివారణకు పోలీసు సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి భద్రతకు భరోసా కల్పిస్తామని తెలిపారు.

పట్టణంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# బాలకృష్ణాపురంలో 'ఆపరేషన్ త్రిశూల్'పై అవగాహన

**- మహిళలు, బాలల రక్షణ.. మాదక ద్రవ్యాల నివారణపై ప్రజలకు ఎస్ఐ ఇమామ్ అవగాహన**



**ఏర్పేడు, పెన్ పవర్, అక్టోబర్ 04:**
ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా ఏర్పేడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఇమామ్ బాలకృష్ణాపురం గ్రామాన్ని సందర్శించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ త్రిశూల్ ప్రధాన ఉద్దేశాలు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్థులకు వివరించారు.

మహిళలు, బాలలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. అనుమానాస్పద ఘటనలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

అలాగే రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, వాహనాలు నడిపే సమయంలో నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

మాదక ద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాల వినియోగం, అక్రమ రవాణా వల్ల కలిగే అనర్థాలను వివరించి, వాటి నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ ఇమామ్ కోరారు. సంబంధిత టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లను కూడా గ్రామస్థులకు తెలియజేశారు.

ఈ సందర్భంగా గ్రామంలోని స్థానిక సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎస్ఐ అడిగి తెలుసుకున్నారు. ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పీసీలు మునిరెడ్డి, మునిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో మంత్రి వాసంశెట్టి సుభాష్







**- స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు.. ఆలయ అభివృద్ధిపై చైర్మన్‌తో చర్చ**

**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 04:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని సందర్శించి, శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో ఆధ్యాత్మిక ప్రశాంతతను ఆస్వాదించిన మంత్రి వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు.

ఆలయానికి విచ్చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ నిర్వహణ అధికారి వెంకటేశ్వర్లు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సాయి ప్రసాద్ ఆలయ అభివృద్ధి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భక్తుల రద్దీ నిర్వహణ తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో పిల్లెం వెంకయ్య హత్య కేసు గురించి కుటుంబ సభ్యులు ఆందోళన

**ఏలూరు జిల్లా వార్తా లోకం ఇంచార్జి**

**. పెన్ పవర్ అక్టోబర్ 04**
ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, దర్భగూడెంలో ఇటీవల సంచలనం సృష్టించిన పిల్లి వెంకయ్య హత్య కేసుకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ హత్య వెనుక ఉన్న అసలు నిజాలు బయటకు రావాలని, తమ కుటుంబానికి న్యాయం జరగాలని వారు కోరుతున్నారు.

ఈ హత్య ఘటనపై తమకు పలు అనుమానాలు ఉన్నాయని, దర్భగూడెం నేషనల్ హైవే పై రోడ్డు మీద ధర్నా చేశారు. ఈ కేసుకు సంబంధించి కొన్ని కీలక విషయాలను మీడియా మిత్రుల ముందు కుటుంబ సభ్యులు మాట్లాడటం జరిగింది

# జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 04**

నంద్యాల పట్టణం ఫరూక్ నగర్ లోని షిఫా వైద్యశాలలో ఆదివారం జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మ ఫౌండేషన్ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు అబ్దుల్ హాది సయాది అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను ఉచితంగా అందజేసి మందులను పంపిణీ చేశారు. ప్రముఖ సర్జన్ డాక్టర్ చిట్టిబాబు, డాక్టర్ రాజారెడ్డి ఐసియు, రిహాబ్ స్పెషలిస్ట్, డాక్టర్ భారతి సన్నపురెడ్డి, న్యూరో స్పెషలిస్ట్, డాక్టర్ శ్రీ వల్లిక స్కిన్ స్పెషలిస్ట్ వైద్య సేవలందించారు. దాదాపు 500 మంది రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు అబ్దుల్ హాది సయాది తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మ ఫౌండేషన్ నాయకులు

మౌలానా హుసేన్ రషాది, మూలాన ఇద్రిస్, హాఫిజ్ మహమ్మద్ రియాజ్, మహమ్మద్ ముస్తఫా, మొహమ్మద్ షరీఫ్ సాహెబ్, మౌలానా మొహమ్మద్ ఫిదా హుసేన్, మౌలానా అబ్దుల్లా మాట్లాడుతూ ఫరూక్ నగర్ లాంటి మైనారిటీ ప్రాంతంలో పేదలు అధికంగా ఉంటారని, వారికి ఉచితంగా వైద్యాన్ని అందించేందుకు తమ వంతు సహాయంగా ఈ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చామని, అలాగే ఈ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలతో పాటు మందులను కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో షిఫా మెడికల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటవీధి శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి ఆలయ సంప్రోక్షణకు మంత్రి ఫరూక్ కి ఆహ్వానం

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 04:**

నంద్యాల పట్టణంలోని కోటవీధిలో వెలసియున్న శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థాన ఆలయ సంప్రోక్షణ మరియు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రాన్ని నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి ఆలయ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చారణలతో మంత్రి ఫరూక్ గారికి వేదాశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయంలో చేపట్టిన నూతన అభివృద్ధి పనులను, సంప్రోక్షణ మహోత్సవ విశేషాలను ఆలయ కమిటీ చైర్మన్ బోయ రామకృష్ణ , సభ్యులు మంత్రి ఫరూక్ వివరించారు. ఈ నెల 11వ తేదీ 10 వ నెల 2026 ఆదివారం రోజున ఉదయం 4:00 గంటల నుండి గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, స్వామివారికి విశేష అభిషేకములు,



రుద్ర హోమము నిర్వహించి, ఉదయం 11:00 గంటలకు పూర్ణాహుతి, మహామంగళహారతి జరుపనున్నట్లు తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని మంత్రి ఎన్ఎండి. ఫరూక్ కి కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ బోయ రామకృష్ణ , సభ్యులు మోహన్ గుప్త , శిరీష , రాధ కృష్ణ శర్మ, సురేష్ శర్మ, మురళి కృష్ణ శర్మ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా మండల రూరల్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గా గంట నరసింహులు




**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 4.**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పరుశురామ్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు గోళ్ళ నరసింహులు ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం మండలం ఎస్సీ మోర్చా రూరల్ మండల అధ్యక్షులుగా గంట నరసింహులు ని నియమించడం జరిగినది జిల్లా అధ్యక్షుడు పరుశురామ్ మాట్లాడుతూ ప్రతి గ్రామము నందు ఎస్సి మోర్చా గ్రామ కమిటీ వేయవలెనని అన్ని వర్గాలను కలుపుకొని ప్రభుత్వం తరపున వచ్చే ఎస్సీ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకొని పక్కా గృహాలు మరియు సబ్సిడీ మరియు ముద్ర లోన్ లు గురించి ప్రతి ఒక్కరికి బడుగు వర్గాల వారికి అదేవిధంగా సూచించారు జిల్లా ఉపాధ్యక్షులు గోళ్ళ నరసింహులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారు చాలా వెనుకబడి ఉన్నారని వారికి సక్రమంగా రుణాలు అందంగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని కొట్టి మిట్టాడుతున్నారని పక్కా గృహాలలో నిర్మాణములో అన్యాయము జరిగిందని గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రుణాలు అవగాహన లేక ఇబ్బందులు పడి ఉన్నారని ప్రతి గ్రామంలో పర్యటించి అవగాహన తెలియజేయవలసినదిగా మండల అధ్యక్షులు సూచించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వారు కోళ్ల గట్ల మణ్ణి పల్లాల వెంకటేశ్వర్లు దర్శికుంట రాజా గండం చిట్టిబాబు పందల రామయ్య మొద్దు సాయి దేవరపాటి శంకర్ పోతురాజు అజరత్తయ్య మంచాల వెంకటేష్ కోలగట్ల విగ్నేష్ పందల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు.

**- నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి...**

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి....**

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 04**

నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్నిర్వహించారు. అనంతరంప్రస్తుతంవారుజీవిస్తు



న్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదనిమీపైనిరంతరంనిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# 13వ రాష్ట్ర స్థాయి ఎక్విప్డ్ బెంచ్ చాంపియన్ షిప్లో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న: వేమవరపు రత్నకుమారి

**. పెన్ పవర్ అక్టోబర్ 04**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు లో ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 13వ రాష్ట్ర స్థాయి ఎక్విప్డ్ బెంచ్ చాంపియన్ షిప్. ఈ పోటీల్లో సీనియర్ మహిళా విభాగం 47 కేటగిరీ లో గోల్డ్ మెడల్ (మొదటి స్థానం) కైవసం చేసుకున్న జగ్గయ్యపేట కి చెందిన వేమవరపు రత్నకుమారి. కోచ్ గంటా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకున్న రత్నకుమారి.

రత్నకుమారి గోల్డ్ మెడల్ సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తున్న జగ్గయ్యపేట స్థానికులు.

# "స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయమే ధ్యేయం - కాకాణి"

**నెల్లూరు అక్టోబర్ 4 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మనుబోలు లోని పద్మావతి కళ్యాణ మండపంలో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తో కలిసి మనుబోలు మండలం లోని అన్ని గ్రామపంచాయతీలకు సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించవలసిన కార్యాచరణపై, చర్చించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి లి

**ఈ సందర్భంగా మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..**

స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్సీపీ సిద్ధం..

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్సీపీ తమ పార్టీ కార్యకర్తలను, నేతలను సమాయత్తం చేస్తోంది. ఇప్పటికే జగన్మోహన్రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల సమన్వయకర్తలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి తగిన దిశా నిర్దేశం చేశారని కాకాణి తెలిపారు. జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు కాకాణి పేర్కొన్నారు, మొదట జిల్లా స్థాయిలో నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించామని, అనంతరం నియోజకవర్గాల వారీగా, ఆ తర్వాత మండల స్థాయి సమావేశాలను పూర్తి చేశామని తెలిపారు, మండల స్థాయి సమావేశాలు ముగిసిన తరువాత, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలతో నేరుగా సమావేశమై క్షేత్రస్థాయిలో వారి సూచనలు, సలహాలు తీసుకుంటూ, ఏదైనా స్థానికంగా సమస్యలు ఉంటే వాటిని ఎలా అధిగమించాలనే దానిపై చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ఇప్పటికే నాలుగు మండలాల్లో ఈ కార్యక్రమాలు పూర్తయ్యాయని, చివరిగా మనుబోలు మండలానికి సంబంధించి గ్రామ స్థాయి నేతలు, స్థానిక నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల కార్యాచరణపై చర్చించినట్లు వెల్లడించారు.

**అధికారులకు కఠిన హెచ్చరిక..**

ప్రతిపక్షాలకు చెందిన అభ్యర్థులకు అనేక అడ్డంకులు సృష్టించాలని అధికారపార్టీ నేతలు యత్నిస్తున్నారని,కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో జాప్యం జరిగినా , నామినేషన్లను ఏదోవిధంగా తోసిపుచ్చేందుకు కొంతమంది అధికారులు ద్వారా ప్రయత్నిస్తున్నారని, అటువంటి చర్యలకు పాల్పడవద్దని అధికారులకు ఆయన సూచించారు.

పోలీస్, రెవెన్యూ మరియు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు తమ బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పక్షపాత వైఖరి ప్రదర్శిస్తే చట్టపరంగా ప్రశ్నిస్తామని, ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చట్టబద్ధంగా రావాల్సిన హక్కులు, పారదర్శకమైన సేవలు అందించాల్సిందేనని ఆయన అధికారులను డిమాండ్ చేశారు

**చంద్రబాబు హామీలు నెరవేర్చలేదు.. డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు..**

జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన ప్రకటించిన ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేశారని, కానీ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని కాకాణి విమర్శించారు. చంద్రబాబు పరిపాలన పట్ల ప్రజల్లో తీవ్ర ఆవేదన, ఆవేశం వ్యక్తమవుతున్నాయని అన్నారు. చంద్రబాబు ప్రజల దృష్టిని మళ్లించేందుకు రోజుకో కొత్త పన్నాగాన్ని పన్నుతున్నారని కాకాణి ఆరోపించారు. "ఒకరోజు కొత్తగా పెన్షన్లు ఇస్తానంటారు, మరోరోజు ఎల్ నినో ప్రభావం ఉందంటూ తనకుతానే 'వాటర్ మ్యాన్' అని కొత్త పేరు తగిలించుకుంటారు" అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పాలన అంటేనే కరువుకు నాంది అని, 'చంద్రబాబు, కరువు కవల పిల్లలు అనే పేరు మరుగుపరచు కోవడానికే మదనపల్లెలో ఉద్యానవన హబ్ అని హంగామా, హడావుడి చేశారని మండిపడ్డారు.

**రైతుల పట్ల చిత్తశుద్ధి ఏది?..**

రైతుల పట్ల చంద్రబాబుకు నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, నెల్లూరు జిల్లాలో ఉన్న 35 మండలాల్లో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ఎందుకు ప్రకటించలేదని కాకాణి ప్రశ్నించారు. మదనపల్లెలో ఉద్యానవన పంటలకు సంబంధించి పెద్ద పెద్ద మాటలు చెప్పిన చంద్రబాబు, నెల్లూరు జిల్లా రైతులు పడుతున్న దయనీయమైన పరిస్థితులను పట్టించుకోకుండా కడుపు కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



**శ్రీశైలం నీటి తరలింపుపై ప్రభుత్వం నిర్లక్ష్యం..**

శ్రీశైలం జలాశయం నుంచి నెల్లూరు జిల్లాకు నీటిని తరలించే విషయంలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించి జిల్లా రైతాంగానికి తీరని ద్రోహం చేసారంటూ కాకాణి మండిపడ్డారు. శ్రీశైలం జలాశయం నుండి నీటిని సోమశిల, కండలేరు జలాశయాలకు తరలించాలని పలుమార్లు డిమాండ్ చేసినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం నుంచి నీటిని సోమశిల, కండలేరు జలాశయాలకు తరలిస్తే నెల్లూరు డెల్టా ప్రాంతంతో పాటు మనుబోలు మండలం, కండలేరు పరివాహక ప్రాంతపు రైతులకు సాగునీరు అందిఉండేదని తెలిపారు. రైపారియన్ హక్కులు ఉన్న రైతులకు నీరు ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఎన్ని ఆందోళనలు చేసినా, ఎంతగా ఒత్తిడి తెచ్చినా శ్రీశైలం నుంచి ఒక్క చుక్క నీరు కూడా వదిలేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రకటన చేశారని కాకాణి ఆరోపించారు.

శ్రీశైలం నుండి జిల్లాకు నీళ్లు తీసుకురావడంలో కూటమి నాయకులు విఫలమయ్యారని మైకుల ముందు ప్రగల్భాలు పలకడమే తప్ప, చంద్రబాబు నిర్ణయంపై నోరు మెదపకపోవడం విచారకరమని అన్నారు. ప్రతి చిన్న విషయానికీ స్పందించే నేతలు రైతు ప్రయోజనాల దగ్గరకు వచ్చేసరికి స్వార్థంతో మౌనంగా ఉండిపోయారని మండిపడ్డారు.

**చంద్రబాబు రైతు ద్రోహి.. వైఎస్సార్సీపీ ప్రజా పక్షాన నిలబడుతుంది..**

చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలను, రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నారని, శ్రీశైలం ప్రాజెక్టు నీళ్లను తెలంగాణ ప్రాంతానికి తరలించుకుపోతున్నా చంద్రబాబు నోరు మెదపకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి ద్రోహం తలపెట్టారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి 34 శాతం ఇస్తామని చెప్పి రకరకాల డ్రామాలాడుతూ దాన్ని పక్కన పెట్టారని, పెన్షన్ల పేరుతోనూ మరో నాటకమాడారని ఆరోపించారు. చంద్రబాబు పరిపాలనపై ప్రజల్లో నమ్మకం లేకపోవడం వల్లే, మళ్లీ మోసం చేసి స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని మండిపడ్డారు. .

**కరవు మండలాల ప్రకటన నిరసన కార్యక్రమాలు..**

నెల్లూరు జిల్లాలోని దాదాపు 35 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాకాణి తెలిపారు. వెంటనే అన్ని మండలాలను 'కరవు మండలాలు'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలా ప్రకటిస్తేనే రైతులు తీసుకున్న రుణాలురీషెడ్యూల్అవడంలాంటి ఉపయోగాలుంటాయని పేర్కొన్నారు. ఈ సమస్యలపై రేపు కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

**ఉచిత పంటల బీమాకు మంగళం..**

జగన్ మోహన్ రెడ్డి హయాంలో రైతులపై పైసా భారం పడకుండా ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేసి, ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించిందని గుర్తుచేశారు. వర్షాభావం లేదా విపత్తుల వల్ల పంట నష్టం జరిగితే రైతులకు ఇన్సూరెన్స్ ద్వారా ఆసరా లభించేదని చెప్పారు. అయితే చంద్రబాబు రాగానే ఉచిత పంటల బీమాకు మంగళం పాడారని, దానివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ధాన్యానికి మంచి ధరలు, కష్టపడి పనిచేసే రైతాంగం ఉన్నప్పటికీ సాగునీరు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దానివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. రైతుల ప్రయోజనాల కోసం తాము శ్రీశైలం నుంచి సాగునీరు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ నెల్లూరు బ్యారేజీ వద్దకు ప్రశ్నించడానికి వెళ్తే, అదేదో నిషేధిత ప్రాంతంగా మమ్మల్ని వెళ్ళనివ్వకుండా పోలీసులతో అడ్డుకుని కేసులు బనాయించారని ఆరోపించారు.

**కూటమి పాలనకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం..**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు





నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు దృఢమైన నిర్ణయంతో ఉన్నారని, స్థానికంగా అందరి వద్ద నుంచి వచ్చిన ఫీడ్బ్యాక్ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మరియు నెల్లూరు జిల్లాలోనే కాకుండా సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ గతంలో కంటే మరింతగా బలపడిందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూటమిలోని అన్ని పార్టీలను ఒంటరిగా ఢీకొట్టడానికి వైఎస్సార్సీపీ పూర్తి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. అక్రమాలకు పాల్పడతాం అంటే సహించేది లేదని తేల్చి చెప్పారు. "నేను ఉన్నన్ని రోజులు నెల్లూరు జిల్లాలో కానీ, సర్వేపల్లి నియోజకవర్గంలో కానీ అక్రమార్కుల ఆటలు సాగనివ్వను" అని హెచ్చరించారు.

**కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటా..**

సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో క్షేత్రస్థాయి పర్యటన పూర్తి చేసుకుని, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలతో మమేకమై మాట్లాడటం జరిగిందని కాకాణి తెలిపారు. ఈ పర్యటనల ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో సంతృప్తికరమైన ఫలితాలు వస్తాయనే ఆశాభావాన్ని నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

ఈసారి తన ఏకైక కోరిక,భగవంతుడిని కోరుకునేది ఒక్కటేకష్టకాలంలో అండగా నిలిచిన సర్వేపల్లి ప్రజల రుణం తీర్చుకోవడానికి భగవంతుడు, జగన్మోహన్ రెడ్డి మరో అవకాశం ఇస్తే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని, తన కుటుంబాన్ని అంటిపెట్టుకుని ఉన్న సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల, కార్యకర్తల రుణం తీర్చుకుంటానని తెలియజేశారు, అధికార పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి అండదండలు అందిస్తానని స్పష్టం చేశారు

**కాకాణి పూజిత మాట్లాడుతూ...**

**వైఎస్సార్సీపీ కార్యకర్తల ధైర్యం అభినందనీయం..**

**చంద్రబాబు మోసపు ప్రచారాలను నమ్మే పరిస్థితి లేదు..**

కూటమి ప్రభుత్వం ఇస్తున్న బూటకపు హామీలను, చంద్రబాబు మోసపు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. గత 28 నెలలుగా గుర్తురానటువంటి పెన్షన్లు, సంక్షేమ పథకాలు సరిగ్గా ఎలక్షన్లు వచ్చేటప్పుడే గుర్తుకొచ్చాయా అని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం నాటకాలాడుతూ ప్రజలకు ఆశ చూపి మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

**బీసీ రిజర్వేషన్లపై ప్రశ్నించిన పూజిత ..**

బీసీలకు 34% రిజర్వేషన్లు ఇస్తామంటూ చంద్రబాబు అబద్ధపు హామీ ఇచ్చారని విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి, అధికారం చేతిలో ఉన్నప్పుడు బీసీలకు 34% రిజర్వేషన్ కల్పించాలనుకుంటే పార్లమెంట్లో నేరుగా చట్టం తీసుకురావడానికి ఉన్న అవకాశాన్ని ఎందుకు ఉపయోగించుకోవడం లేదని ప్రశ్నించారు. అది వదిలేసి చంద్రబాబు కోర్టుల నెపంతో మోసపు మాటలు చెబుతున్నారని ధ్వజమెత్తారు.

**స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయం ఖాయం..**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘనవిజయం సాధించడం ఖాయమని కాకాణి పూజిత ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుల పర్యటన

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 04 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప ఈనెల 5, 6 తేదీల్లో నంద్యాల జిల్లాలో పర్యటించనున్నట్లు ఐటీడీఏ (పీవీటీజీ-చెంచు), శ్రీశైలం ప్రాజెక్ట్ అధికారి పి.వి.ఎస్. నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా అక్టోబర్ 6వ తేదీ ఉదయం 9.30 గంటలకు సున్నిపెంటలోని (ఏ పి టి డబ్ల్యూ ఆర్ ఎస్)(బాలుర) పాఠశాల, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడనున్నారు. విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి, వారి సమస్యలు మరియు అవసరాలను తెలుసుకోనున్నారు. ఉదయం 11 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ సిబ్బంది, ఐటీడీఏ అధికారులు, ఉద్యోగులతో



సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, గిరిజన సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమీక్షించనున్నారు.

లిఅనంతరం సాయంత్రం 4 గంటలకు దోర్నాల మండలం మర్రిపాలెం గ్రామంలోని ఎస్టీ కాలనీని సందర్శించి గిరిజనులతో నేరుగా సంభాషించనున్నారు. గిరిజనుల జీవన పరిస్థితులు, స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల అవసరాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోనున్నారు. గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని సంబంధిత అంశాలపై సమీక్ష చేయడం జరుగుతుందన్నారు.

# కూటమి పద్మవ్యూహం....వైసీపీ తట్టుకోగలదా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను త్వరలో నిర్వహించనుంది. అయితే 2021లో వైసీపీ ప్రభుత్వం హయాంలో కూడా స్థానిక ఎన్నికలు జరిగాయి. అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమిటి అంటే ఆనాడు పరోక్ష ఎన్నికలు జరిగాయి. మేయర్ జెడ్పీ చైర్మన్లను సభ్యులు ఎన్నుకునే వారు. దాంతో పెద్ద ఎత్తున సభ్యుల బలం కోసం ఏకగ్రీవాలను వైసీపీ ప్రోత్సహించింది అన్న విమర్శలు వచ్చాయి. అంతే కాదు ప్రతిపక్ష పార్టీలు నామినేషన్లు కూడా వేయకుండా అధికార బలంతో అడ్డుకుందని కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో జెడ్పీ ఎన్నికల నుంచి టీడీపీ మధ్యలోనే తప్పుకుని తన నిరసనను వ్యక్తం చేసింది. మొత్తానికి నూటికి తొంభై శాతం దాకా వైసీపీ గెలిచి లోకల్ బాడీస్ లో పాగా వేసింది. అయినా ఏమి లాభం, 2024 లో ఈ స్థానిక ఎన్నికల ఫలితాలు పెద్దగా ఉపయోగపడలేదు, వైసీపీ చిత్తుగా ఓటమి పాలు అయింది.

**కట్ చేస్తే కూటమి సర్కార్ :**

ఇక ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్థానిక ఎన్నికలను నిర్వహిస్తోంది. ఈ ఎన్నికల్లో నిజానికి వైసీపీ మొదట పాల్గొనరాదనే చర్చ సాగింది అని అంటున్నారు. ఎపుడైతే మేయర్ జెడ్పీ చైర్మన్లు మునిసిపలి చైర్మన్లకు ప్రత్యక్ష ఎన్నికల విధానం అమలులోకి తీసుకుని వచ్చారో దాంతో వైసీపీలో కొత్త ఆశలు చిగురించాయి. ప్రత్యక్ష ఎన్నికలు కాబట్టి కీలక పదవుల విషయంలో పార్టీ జెండా జగన్ ఇమేజ్ ఉపయోగపడతాయని భావిస్తూ ఆ పార్టీ పోటీ చేయాలని నిర్ణయించుకుంది. ఇక జగన్ అయితే వెరీ సీరియస్ అన్నట్లుగా లోకల్ బాడీ ఎన్నికలను తీసుకున్నారు. పదే పదే పార్టీ సమావేశాలలో ఆయన ఎన్నికలు చాలా కీలకం అని ప్రస్తావిస్తున్నారు. పార్టీ శ్రేణులను ఆయన ఎన్నికల సమరం వైపుగా నడిపించే ప్రయత్నం చేస్తూ ఉత్సాహం నింపుతున్నారు.

**అదే సందేహంగా :**

అంతవరకూ బాగానే ఉంది కానీ కూటమి ప్రభుత్వం కూడా ఆనాడు వైసీపీ చేసినట్లుగా అధికార బలం చూపిస్తే ఏమవుతుంది అన్నదే ఫ్యాన్ పార్టీలో సందేహంగా ఉంది. నామినేషన్ల నుంచే నాడు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు ప్రతిపక్షాలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి ఉంటుందా అని చర్చిస్తున్నారు. అభ్యర్థులను నిలబెట్టడం వరకూ అయితే వైసీపీ అధినాయకత్వం వారికి ఉత్సాహం ఇస్తోంది. అయితే వారు రంగంలో చివరి దాకా ఉండాలి. అధికార కూటమి ఒత్తిళ్లను తట్టుకోవాల్సి ఉంటుంది. అంతే కాదు పోలీసులను ప్రయోగిస్తే ధీటుగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక అభ్యర్థులుగా ఉన్న వారి చరిత్రను మొత్తం తిరగతోడే చాన్స్ ఉంది. ఇలా అన్ని వైపుల నుంచి వచ్చే కష్టాలను నష్టాలను భరిస్తూ వైసీపీ శ్రేణులు ఎంతవరకూ ముందుకు వెళ్తాయి అన్నది పార్టీ పెద్దలలో కూడా ఉంది అని అంటున్నారు.

**నిలిచి పోరాడితేనే :**

అన్ని ఇబ్బందులు అధిగమించి నిలిచి పోరాడితేనే వైసీపీ గెలిచినట్లు అని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకూ చూస్తే ప్రజాభిప్రాయంలో పెద్దగా తేడా ఏమీ ఉండదని అంటున్నారు. ఇంకా కూటమి చేతిలో సగం పాలన ఉండగా జనాలు ప్రతిపక్షాన్ని గెలిపించి అభివృద్ధిని తమ ప్రాంతంలో దూరం చేసుకోరని కూడా అంటున్నారు. అందువల్ల వైసీపీ పెద్ద ఎత్తున గెలిచేస్తుంది అన్నది ఆ పార్టీలో ఉత్సాహం కోసం అన్నట్లుగానే చూడాలని అంటున్నారు అదే సమయంలో వైసీపీ తుది వరకూ పోరాడి తన ఓటు బ్యాంక్ ని కాపాడుకుంటూ నిలిస్తే మాత్రం అదే అసలైన గెలుపుగా చూడాలని అంటున్నారు. అధినాయకత్వం కూడా అందుకోసమే పోటీకి దింపుతోందని చెబుతున్నారు. మరి వైసీపీ తట్టుకుంటుందా అన్నదే అతి పెద్ద ప్రశ్నగా ఉంది.

# అందుకే కళ్ళు మూసుకున్నాం... చిన్న శ్రీనుపై బొత్స !



**హైదరాబాద్ పెన్ పవర్:** విజయనగరం జిల్లాలో స్థానిక ఎన్నికల రాజకీయం కంటే కూడా వైసీపీలో చిన్న శ్రీను ప్రకంపనలు తదనంతర పరిణామాలే ఎక్కువ హీట్ ని పుట్టిస్తున్నాయి. చిన్న శ్రీను పార్టీని వీడి నెల రోజులు అవుతున్నా ఆ ప్రభావం వైసీపీని స్థిమితం లేకుండా చేస్తోంది. తాజాగా చిన్న శ్రీను వియ్యంకుడు బడ్డుకొండ అప్పలనాయుడు సస్పెండ్ అయ్యారు. దాంతో ఆగ్రహించిన ఆయన వైసీపీకి గుడ్ బై చెప్పారు. మరిన్ని వికెట్లు పడబోతున్నాయని చిన్న శ్రీను వర్గం ఒక వైపు సంకేతాలు ఇస్తోంది. విజయనగరం జిల్లా వైసీపీ అంటేనే మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నంతగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ మొత్తం పరిణామాల మీద బొత్స తనదైన శైలిలో స్పందించారు. ఎస్ కోట నియోజకవర్గంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బొత్స మాట్లాడుతూ పార్టీని వీడిన వారిది దోపిడీయే అజెండా అని హాట్ కామెంట్స్ చేశారు.

**పోతే ఏటవుతాది :**

బొత్స ఉత్తరాంధ్ర భాషలో మాట్లాడుతూ పార్టీ అన్నాక ఇలాంటివి సహజం అన్నారు. ఒకరిద్దరు నాయకులు బయటకు వెళ్ళినంత మాత్రాన ఏమవుతుందని ప్రశ్నించారు. పార్టీ ఎప్పటికీ శాశ్వతం అన్నారు. వైసీపీకి జనంలో ఆదరణ ఉందని ప్రజలు పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. అందువల్ల నాయకులు వెళ్తే పార్టీకి ఏమీ కాదని చెప్పారు. స్వార్థంతో స్వలాభంతోనే కొందరు పార్టీని వీడిపోతున్నారు అని ఆయన మండిపడ్డారు. నాయకులు వెళ్ళినంత మాత్రాన కార్యకర్తలకు ఎలాంటి నష్టం లేదని అన్నారు. వారికి పార్టీ అండగా ఉంటుందని బొత్స చెప్పారు.

**ప్రేమ ఎక్కువైపోయి :**

చిన్న శ్రీను పార్టీని వీడడం మీద బొత్స వ్యాఖ్యానిస్తూ అభిమానం ప్రేమ ఉన్న చోట కళ్ళు మూసుకుని పోతాయని వ్యాఖ్యానించారు. అందువల్లనే ఇన్నాళ్ళూ కొన్ని విషయాలని పట్టించుకోలేదని అన్నారు. అది తమ అవివేకం కూడా కావచ్చు లేదా అశ్రద్ధ కూడా కావచ్చు అని బొత్స తన మీదనే సెటైర్లు వేసుకున్నారు. ఆనాడు దృష్టి పెట్టకపోవడం వల్లనే ఇలాంటివి జరిగాయని, ఇలా ఫిరాయిస్తున్న వారి అసలు ఉద్దేశ్యాలు కూడా ఆలస్యంగానే అర్థం అయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. ఈసారి చాలా జాగ్రత్తగా ఉంటామని కార్యకర్తలకే పెద్ద పీట వేస్తామని ఆయన చెప్పారు.

**కష్టపడిన వారికే :**

ఎవరైతే పార్టీ కోసం పనిచేస్తారో కష్టపడతారో వారికే ప్రాధాన్యత ఉంటుందని బొత్స అన్నారు. తాను క్యాడర్ కి అండగా ఉంటాను అని ఆయన హామీ ఇచ్చారు. ఏపీలో కూటమి పాలన తీరు మీద కూడా ఆయన నిప్పులు చెరిగారు. తన మొత్తం రాజకీయ జీవితంలో ఈ తరహా దోపిడీ పాలన చూడలేదని బొత్స మండిపడ్డారు. ప్రజలతో కలిసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాల మీద వైసీపీ ఉద్యమిస్తుందని బొత్స స్పష్టం చేశారు.

**బొత్స చెప్పిందేంటి :**

ఇవన్నీ పక్కన పెడితే బొత్స చెప్పిందేంటి అన్నది వైసీపీలో చర్చ సాగుతోంది. సొంత మేనల్లుడు కాబట్టే చూసీ చూడనట్లుగా వ్యవహరించామని ఇపుడు ఆయన పశ్చాతాపం పడుతున్నారా అన్నది కూడా ఆలోచిస్తున్నారు. బొత్సకు చిన్న శ్రీను పార్టీని వీడడం వంటి పరిణామం అయితే ఇబ్బందికరంగా మారిందనే అంటున్నారు. పోయే వారు పోతారు అని తేలికగా అంటున్నా జిల్లా రాజకీయాల్లో వైసీపీకి అలాగే బొత్స ఆధిపత్యానికి ఒక సవాల్ గానే ఈ పరిణామాలు ఉండబోతున్నాయని కూడా విశ్లేషిస్తున్నారు.

# ఐరోపా అంటుకుంది.. ఆ రెండు దేశాలు అట్టుడుకుతున్నాయి..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐరోపా ఖండంలోని రెండు ఆర్థిక వ్యవస్థలైన ఫ్రాన్స్, స్పెయిన్‌లు ప్రస్తుతం తీవ్ర సామాజిక, రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయాయి. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ వేలాది మంది ప్రజలు, యువత రోడ్లపైకి వచ్చి చేస్తున్న ఆందోళనలు ఆయా దేశాలలో కలకలం సృష్టిస్తున్నాయి. వేర్వేరు అంశ ప్రాతిపదికన ఈ నిరసనలు ఉద్భవించినప్పటికీ.. ప్రభుత్వాల విధానాల పట్ల పౌరుల్లో పెరుగుతున్న అసంతృప్తి, నిరాశలు ఈ పోరాటాలకు ప్రధాన ఇంధనంగా మారాయి. రోజువారీ జీవితాన్ని శాసిస్తున్న ప్రాథమిక వసతుల కరవుపై పౌరులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఫ్రాన్స్‌లో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. దేశ విద్యావ్యవస్థలో పేరుకుపోయిన లోపాలు, నిర్లక్ష్య వైఖరిపై విద్యార్థి లోకం మండిపడుతోంది. పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడానికి అవసరమైన ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటంతో పాటు.. తరగతి గదుల కొరత విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. కనీస మౌలిక సదుపాయాలు లేని వాతావరణంలో విద్యను కొనసాగించాల్సి రావడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిరసనకారులు వీధుల్లో నిర్వహించిన ర్యాలీలు, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో పలు నగరాలు అట్టుడికాయి. కొద్ది ప్రాంతాల్లో ఆందోళనలు అదుపు తప్పడంతో పోలీసులు బలాన్ని ప్రయోగించాల్సి వచ్చింది. ఈ క్రమంలో సుమారు ఐదు వేల మంది నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఫ్రాన్స్ చరిత్రలోనే నిరసనల తీవ్రతను ప్రతిబింబిస్తోంది. విద్యా వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేసి.. మౌలిక సదుపాయాలను వెంటనే మెరుగుపరచకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.




మరోవైపు స్పెయిన్‌లో గృహ నిర్మాణ, అద్దెల సంక్షోభం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. నియంత్రణ లేని అద్దెల పెంపు సామాన్య, దిగువ మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. ఆదాయంలో అధిక భాగం నివాస ఖర్చులకే వెచ్చించాల్సి రావడంతో జీవన ప్రమాణాలు ఘోరంగా పడిపోతున్నాయని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల అద్దెలపై తక్షణమే పరిమితులు విధించాలని.. అద్దెకు ఉంటున్న వారిని యజమానులు అన్యాయంగా ఖాళీ చేయించకుండా చట్టపరమైన రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్పెయిన్‌లోని దాదాపు యాభైకి పైగా నగరాల్లో ఈ తరహా పోరాటాలు కొనసాగుతున్నాయి. వేలాది మంది ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. విద్య, గృహ వసతి వంటి అత్యంత ప్రాథమిక హక్కుల నిరాకరణ పట్ల పౌరుల్లో వ్యక్తమవుతున్న ఈ అసంతృప్తి కేవలం

తాత్కాలికమైనది కాదని.. ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రాథమిక అవసరాలను తీర్చడంలో అధికార యంత్రాంగాలు విఫలమైనప్పుడు ప్రజలలో కలిగే తీవ్రమైన నిరాశే ఇటువంటి నిరసనలకు మూలకారణం. పరిస్థితి మరింత విషమించక ముందే ప్రభుత్వాలు స్పందించి.. నిరసనకారుల సమంజసమైన డిమాండ్లను చర్చల ద్వారా పరిష్కరించకపోతే.. ఈ ఉద్యమాలు మరింత తీవ్రరూపం దాల్చి దేశ ఆర్థిక, సామాజిక పరిస్థితులను మరింత ప్రమాదంలో పడేసే అవకాశం ఉంది.

# వారసులకు నో టికెట్ ?



**హైదరాబాద్ పెన్ పవర్:** వారసులు అంటేనే అది ఒక అర్హతగా చాలా మంది ముందుకు వస్తున్నారు. దాంతో పార్టీలో ఏళ్ల తరబడి ఉన్న వారు, అవకాశాల కోసం వేచి చూస్తున్న వారు వెనకబడిపోతున్నారు. అదే సమయంలో పార్టీ కొందరికి మాత్రమే పరిమితం అవుతోంది అన్న చర్చకు కూడా ఆస్కారం ఉంటోంది. అందుకే వారసులకు టికెట్ విషయంలో టీడీపీ స్ట్రాంగ్ డెసిషన్ తీసుకుందని ప్రచారం సాగుతోంది. టీడీపీ మాత్రమే కాదు కూటమి పార్టీలకు కూడా ఇదే రూల్ వర్తించేలా ఉమ్మడి డెసిషన్ చేస్తున్నారు అని కూడా అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఇపుడు పెద్ద ఎత్తున పోటీ పడుతున్న వారసులకు ఈ నిర్ణయం అమలు అయితే మాత్రం నిరాశ తప్పదని అంటున్నారు.

**మేయర్ చుట్టూనే :**

విశాఖ మేయర్ చుట్టూ వారసులు పోటీ మామూలుగా లేదు, కేవలం ముగ్గురు నేతలు తప్పించి ఉమ్మడి విశాఖ జిల్లాలో దాదాపుగా అంతా కూడా తమ వారి కోసం విపరీతంగా ప్రయత్నాలు చేస్తున్నారు అని అంటున్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, అలాగే జనసేనకు చెందిన పెందుర్తి అనకాపల్లి ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, కొణతాల రామకృష్ణ మాత్రమే ఈ వారసులని తీసుకుని రావడం లేదు. వారి నుంచి మాత్రమే ఎలాంటి సిఫార్సులు లేవని అంటున్నారు. వీరు తప్పించి మిగిలిన వారు అంతా తమ కుటుంబాలలో సతీమణినో అన్న దమ్ములనో కుమారుడు లేదా కుమార్తెలనో మేయర్ కుర్చీ కోసం పోటీకి పెట్టాలని తపిస్తున్నారు అని ప్రచారం సాగుతోంది.

**అడ్డుకట్ట పడినట్లే :**

కూటమి పార్టీలు కనుక ఉమ్మడిగా వారసులకు నో టికెట్ అన్న కీలక నిర్ణయం తీసుకుంటే మాత్రం వారికి అడ్డుకట్ట పడుతుందని అంటున్నారు. అంతే కాదు మేయర్ రేసులో ఉన్న వారిలో సగానికి సగం మంది పక్కకు తప్పుకున్నట్లు అవుతుందని అంటున్నారు. అసలు ఇలా ఎందుకు కూటమి పార్టీలు ఆలోచన చేస్తున్నాయంటే ఒకరి వారసులకు ఇస్తే మరో నేత తమ వారికి ఇవ్వలేదని అసంతృప్తి చెందే చాన్స్ ఉంటుంది. అది నాయకుల మధ్య పార్టీల మధ్య సమస్యగా మారుతుంది. అలాగే కార్యకర్తలు సైతం తీవ్ర అసంతృప్తి చెందుతారు. పార్టీ కోసం కష్టపడిన ద్వితీయ తృతీయ శ్రేణి నేతలు కూడా అసహనానికి లోను అవుతారు. అందుకే వీటికి చెక్ చెప్పేందుకే ఈ డెసిషన్ తీసుకుంటున్నారు అని అంటున్నారు.

**కొత్త వారికే :**

ఇక జీవీఎంసీలో మేయర్ తో పాటు 120 వార్డులలో అత్యధిక శాతం పార్టీలో యువతకు కొత్త తరానికి అవకాశం ఇవ్వాలని కూడా ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. దాని వల్ల నాయకత్వం పెరగడమే కాకుండా జనంలోనూ సానుకూలత ఏర్పడుతుందని పార్టీల విజయానికి అది కారణం అవుతుందని కూడా అంచనా వేస్తున్నారు. అలా బహుముఖీయమైన ప్రయోజనాలను ఆశించి వారసులకు చెక్ చెప్పబోతున్నారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే కేవలం విశాఖ మేయర్ కే కాకుండా రాష్ట్రంలో వీలైనంత మేర వారసులను దూరంగా పెట్టాలని కూడా కూటమి పార్టీలు ఆలోచన చేస్తున్నాయని అంటున్నారు. దీని వల్ల స్థానిక సంస్థలలో యువతకు మహిళలకు అలాగే సమర్థ నేతలకు మరిన్ని అవకాశాలు దక్కుతాయని అంటున్నారు. ఒక విధంగా ఇది మంచి నిర్ణయం అని అంతా స్వాగతిస్తున్నారు. ఒక నాయకుడి ఇంటికే పదవులు అన్నీ వెళ్లడం కంటే అధికారం వికేంద్రీకరణ జరగడం అర్హులకు అందలాలు దక్కడమే అసలైన ప్రజాస్వామ్యం అని అంటున్నారు.

# ఏపీ కూటమి సర్కారుకు అదే 'అభయం'!



**హైదరాబాద్ పెన్ పవర్:** అన్ని కాంబినేషన్లు సూపర్ హిట్ కావు. సినిమాల సంగతి ఎలా ఉన్నా రాజకీయాలు అందుకు పూర్తి భిన్నం. రెండు రాజకీయ పార్టీలు కలిసి భాగస్వామ్యంతో ప్రభుత్వాన్ని నడపటం అంత తేలికైన విషయం కాదు. ఏపీలో అయితే ఏకంగా మూడు పార్టీలు. అది కూడా మిగిలిన మూడు భిన్నమైన పార్టీ. నిజానికి ఈ పార్టీల మధ్య పొత్తే ఒక విచిత్రం. ఎందుకంటే భావసారూప్యతల సంగతి పక్కన పెడితే.. ఈ మూడు పార్టీల అధినేతలు మినహాయించి.. నేతలు.. క్యాడర్.. చివరకు ఈ పార్టీల మద్దతుదారులు.. సానుభూతిపరుల మధ్య కూడా కలిసిమెలిసి ఉన్నట్లుగా కనిపించదు. మూడు పార్టీల అగ్రనేతలు మినహాయించి.. మిగిలిన వారి మధ్యన అభిప్రాయభేదాలకు కొదవ లేదు. ఈ కారణంగానే.. తమ మధ్య ఉన్న దూరాన్ని అధినేతలకు అపాదించే క్రమం కనిపిస్తూ ఉంటుంది. ఇక్కడే ఏపీ కూటమి పార్టీ మధ్య ఒక ఆసక్తికర మేజిక్ కనిపిస్తుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు ప్రతి మూడు నెలలకు ఒక ప్యాట్రన్ కొట్టొచ్చినట్లు కనిపిస్తూ ఉంటుంది. మీడియా.. సోషల్ మీడియా.. వాట్సప్ గ్రూపుల్లో కూటమి పార్టీలు ముఖ్యంగా తెలుగుదేశం –జనసేన మధ్య పొరపొచ్చాలు మొదలయ్యాయని.. టీడీపీ అధినాయకత్వం తీరు మీద జనసేనాని గుర్రుగా ఉన్నారని చెబుతూ.. దానికి రెండు మూడు అంశాల్ని సాక్ష్యంగా చూపిస్తూ చర్చలు మొదలు పెడతారు. అది అంతకంతకూ పెరుగుతూ ఉంటుంది. కొద్ది రోజులకు అదేమీ లేదన్నట్లుగా ఏదో ఒక కార్యక్రమంలోనూ.. మరే సందర్భంలోనో చంద్రబాబు, పవన్ మధ్య ఆత్మీయ అనుబంధం అలానే కొనసాగుతుందన్నది స్పష్టమవుతుంది. అంతేకాదు.. పవన్.. లోకేశ్ మధ్య కూడా వేలెత్తి చూపించేలా వ్యవహారశైలికి సంబంధించిన సాక్ష్యాలు ఉండకపోవటం.. జరుగుతున్న ప్రచారానికి భిన్నంగా వారిద్దరూ ఆత్మీయంగా కలిసి ఉండటం కనిపిస్తుంది. కూటమి సర్కారులో సూపర్ పవర్ గా పేర్కొనే లోకేశ్.. జనసేనానితో మాత్రం ఒదిగి ఉంటారు. నిజంగానే అన్న ఉంటే.. తమ్ముడు ఎలా బిహేవ్ చేస్తాడో.. అలానే పవన్ ముందు లోకేశ్ తీరు ఉంటుంది. ఇక్కడే మరో ఆసక్తికర అంశాన్ని ప్రస్తావించాలి. నిజానికి ఈ తీరే కూటమి సర్కారుకు శ్రీరామరక్షగా చెప్పాలి. చంద్రబాబు.. పవన్ కల్యాణ్ మధ్య బంధం కూడా ఎంతో మెచ్యూర్డ్ గా కనిపిస్తుంది. కొన్ని అంశాల విషయంలో చంద్రబాబు పాలన మీద పవన్ కు విభేదాలు ఉన్నా.. వాటిని బయటకు రానివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. అదేసమయంలో పవన్ కల్యాణ్ మనసుకు నొచ్చుకునేలా వ్యవహరించేందుకు చంద్రబాబు సుతారం ఇష్టపడని తత్త్వం కనిపిస్తుంది. అందుకే ఆచితూచి అన్నట్లుగా వ్యవహరిస్తారు. కూటమి సర్కారులో పవన్ కల్యాణ్ కు ప్రాధాన్యత తగ్గుతుందన్న మాట తరచూ వినిపించే క్రమాన్ని వెంటనే గుర్తించటం.. దానికి ఫుల్ స్టాప్ పెట్టేలా చంద్రబాబు చేతల్లో చూపించటం కనిపిస్తుంది. ఇక్కడే మరో అంశాన్ని ప్రస్తావించాలి. గతంలోనూ పలు పార్టీల భాగస్వామ్యంతో పని చేసిన సందర్భాలు ఉన్నాయి. అన్ని సందర్భాల్లోనూ తనకున్న బలాన్ని ప్రదర్శించేందుకు చంద్రబాబు వెనుకాడేవారుకాదు. కానీ.. కూటమి సర్కారులో అలా కాదు. తనకున్న బలం కంటే కూడా పవన్ తో ఉన్న బంధానికే అధిక ప్రాధాన్యత ఇవ్వటం కనిపిస్తుంది. పవన్ సైతం తనకున్న బలం.. తన పార్టీకి ఉన్న శక్తిసామర్థ్యాలు.. తన ప్రత్యర్థికి, తనకు ఉన్న తేడాను గుర్తించే విషయంలో ప్రాక్టికల్ గా ఉండటం కూడా కూటమి సర్కారు సాఫీగా సాగేందుకు సాయం చేస్తుందని చెప్పాలి. చేతి వేళ్లు ఒకేలా ఉండవన్న విషయాన్ని చంద్రబాబు.. పవన్ కల్యాణ్.. లోకేశ్ లు పూర్తిగా ఏకీభవించటమే కాదు.. అలా లేకపోవటం లోపం కాదు.. అదో సానుకూలాంశమన్న విషయాన్ని బలంగా నమ్ముతారు. వేళ్లన్ని ఒకేలా ఉండకపోవటమే అసలుసిసలు బలమన్నట్లుగా.. కూటమిలోని భిన్నత్వమే వారిని ఏకం చేస్తుందన్న విషయాన్ని మర్చిపోకూడదు. కూటమి సర్కారులోని భాగస్వామ్య పక్షాలన్నికూడా తమ బలాలు.. బలహీనతలు మాత్రమే కాదు.. తామంతా కలవటానికి కారణమైన అంశాల్ని మర్చిపోకపోవటమే అసలుసిసలు మేజిక్ గా చెప్పాలి.

## వైభవ్ సూర్యవంశీకి నో ఛాన్స్.. వెస్టిండీస్‌తో తొలి T20కి ప్లేయింగ్ XI ఇదే!





**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా.. ఇప్పుడు 5 మ్యాచ్‌ల ు20 సిరీస్‌కు సిద్ధమైంది. పొట్టి ఫార్మాట్‌లో జరగనున్న ఈ సిరీస్ అక్టోబర్ 6వ తేదీ నుంచి లక్నోలోని ఏకనా క్రికెట్ స్టేడియం దీ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. ఇటీవల జపాన్ వేదికగా ముగిసిన 2026 ఆసియా క్రీడలలో శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని భారత జట్టు స్వర్ణ పతకం సాధించి అజేయ ఊపు మీదుంది. ఆసియా గేమ్స్ లో వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షణలో ఆడిన ఈ యువ జట్టు, ఇప్పుడు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో విండీస్‌తో తలపడనుంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా పేస్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరంగా ఉంది.

**తొలి T20I కోసం పుజారా ప్లేయింగ్ XI ఇదే:**

ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌తో జరగబోయే తొలి ు20 మ్యాచ్ కోసం టీమిండియా మాజీ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా స్టార్ స్పోర్ట్స్ కోసం తన ప్లేయింగ్ ఎలెవెన్‌ను ప్రకటించాడు. ఆసియా క్రీడల్లో అద్భుత ప్రదర్శన చేసిన యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని పుజారా తన తుది జట్టు నుంచి పక్కన పెట్టి బెంచ్‌కే పరిమితం చేశారు.

ఓపెనర్లుగా వికెట్ కీపర్ సంజు శాంసన్, అభిషేక్ శర్మలకు పుజారా చోటు కల్పించారు. ఇక మూడో స్థానంలో ఇషాన్ కిషన్, నాలుగో స్థానంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లను ఎంచుకున్నారు. మిగతా బ్యాటింగ్ ఆర్డర్‌లో తిలక్ వర్మ (5), శివమ్ దూబే (6), ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి (7) స్థానం సంపాదించారు.

స్పిన్ విభాగంలో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లకు చోటు దక్కగా.. పేస్ అటాక్‌లో అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు యువ ఆటగాడు ప్రిన్స్ యాదవ్‌కు అవకాశం ఇచ్చారు. అయితే ఆశ్చర్యకరంగా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు పుజారా తన తుది జట్టులో చోటు కల్పించలేకపోయాడు.

వెస్టిండీస్‌తో జరిగే తొలి ు20 కోసం నా ప్లేయింగ్ ఎలెవెన్ ఇదే: సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా వస్తారు. నం.3లో ఇషాన్ కిషన్, నం.4లో శ్రేయస్ అయ్యర్, నం.5లో తిలక్ వర్మ, నం.6లో శివమ్ దూబే, నం.7లో నితీశ్ కుమార్ రెడ్డి, నం.8లో అక్షర్ పటేల్, నం.9లో కుల్దీప్ యాదవ్, నం.10గా అర్ష్‌దీప్ సింగ్, నం.11గా ప్రిన్స్ యాదవ్ ఉంటారని పుజారా పేర్కొన్నారు.

**తొలి T20 ప్లేయింగ్ ఎలెవెన్:**

సంజు శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్.

# ఈ స్వర్ణం తేలిగ్గా రాలేదు.. వారి అనుభవమే మా విజయానికి కారణమైంది: సంజూ శాంసన్

**ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకున్న భారత పురుషుల క్రికెట్ జట్టు**

**ఈ స్వర్ణం తేలిగ్గా రాలేదని వ్యాఖ్యానించిన సంజూ శాంసన్**

**అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉండటమే విజయానికి కారణమని వెల్లడి**

**ఫైనల్ ఒత్తిడిని అధిగమించడంలో సీనియర్లు కీలకపాత్ర పోషించారన్న సంజూ**





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో భారత జట్టు స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. ఉత్కంఠభరిత ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే, ఈ స్వర్ణం తమకు సులభంగా దక్కలేదని, దీనికోసం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందని భారత వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అన్నాడు. అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కూడిన 'ఏ' టీమ్‌ను బరిలోకి దించడం వల్లే పాకిస్థాన్‌తో ఫైనల్ మ్యాచ్‌లో ఒత్తిడిని అధిగమించగలిగామని స్పష్టం చేశాడు. ఈ విజయం అనంతరం సంజూ శాంసన్ మాట్లాడుతూ.. "మాది చాలా అనుభవజ్ఞులైన జట్టు. ప్రాక్టీస్, మ్యాచ్‌లు లేనప్పుడు కూడా మమ్మల్ని మేము ఎలా ప్రేరేపించుకోవాలో, శక్తిని ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు. ఆసియా క్రీడలకు 'ఏ' టీమ్‌ను తీసుకురావడం నిజంగా కలిసి వచ్చింది. పాకిస్థాన్‌తో ఫైనల్‌లో అదే జరిగింది. అందరికీ ఇది ఒక సరైన మ్యాచ్‌లా అనిపించింది" అని వివరించాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ అద్భుత అర్ధసెంచరీలతో రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లకు 211 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ కూడా గట్టిగానే పోరాడింది. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై దూకుడుగా ఆడి, చివరి వరకు మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చింది. అయితే, భారత బౌలర్లు సమష్టిగా రాణించడంతో పాకిస్థాన్ 6 వికెట్లు కోల్పోయి 192 పరుగులకే పరిమితమైంది.

"చివరకు ఒక మంచి మ్యాచ్ ఆడే అవకాశం లభించింది. మేం 200 పరుగులు చేశాక పాకిస్థాన్‌కు ఛేజింగ్ కష్టమవుతుందని అనుకున్నాం. కానీ, వికెట్ బాగుండటంతో వాళ్లు కూడా బాగా ఆడారు. ప్రేక్షకులకు ఒక మంచి ఫైనల్ చూసే అవకాశం దక్కింది. ఈ స్వర్ణం మాకు సులభంగా దక్కలేదు. కష్టపడి సాధించాం కాబట్టే ఎక్కువ సంతృప్తినిచ్చింది. మేమంతా చాలా సంతోషంగా ఉన్నాం" అని సంజూ పేర్కొన్నాడు.

ఆసియా క్రీడల ఫైనల్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం గొప్ప అవకాశమని, అయితే ఆట ప్రారంభమయ్యాక పరిస్థితులకు అనుగుణంగానే ఆడామని, ఒత్తిడిని దరిచేరనీయలేదని సంజూ స్పష్టం చేశాడు.

## నేను సాధించలేకపోయాను.. రోహిత్ అయినా దాన్ని అందుకోవాలి: గవాస్కర్



**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ తో చివరి వన్డేలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుత ఫామ్‌తో 92 పరుగులు చేసినప్పటికీ, భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ మాత్రం అసంతృప్తి వ్యక్తం చేశాడు. సెంచరీకి కేవలం 8 పరుగుల దూరంలో రోహిత్ ఔట్ కావడం తనను నిరాశపరిచిందని అన్నాడు. రోహిత్ శర్మ తన కెరీర్‌ను ఓ ప్రత్యేకమైన మైలురాయితో ముగించాలని తాను కోరుకుంటున్నట్లు గవాస్కర్ ఒక ఆసక్తికర లక్ష్యాన్ని నిర్దేశించాడు. జియోస్టార్‌లో ప్రసారమైన 'హయర్ క్రికెట్ లైవ్' కార్యక్రమంలో గవాస్కర్ మాట్లాడుతూ.. "2027 వన్డే ప్రపంచకప్ తర్వాత సుమారు 40 ఏళ్ల వయసులో రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉంది. నా వ్యక్తిగత కోరిక ఏంటంటే.. అతను రిటైర్ అయ్యే నాటికి అతని వయసు కన్నా ఎక్కువ వన్డే సెంచరీలు చేయాలి. ప్రస్తుతం రోహిత్ ఖాతాలో 35 సెంచరీలు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో శతకం పూర్తి చేసి ఉంటే, ఆ సంఖ్య 36కు చేరేది. తద్వారా 40 సెంచరీల మార్క్‌కు మరింత దగ్గరయ్యేవాడు" అని అభిప్రాయపడ్డాడు. ఈ సందర్భంగా తన కెరీర్‌లోని చివరి దశను గవాస్కర్ గుర్తుచేసుకున్నాడు. "నాకు 38 ఏళ్ల వయసులో, టెస్టుల్లో 38 సెంచరీలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. కానీ దురదృష్టవశాత్తు మూడుసార్లు 90ల్లో ఔటయ్యాను. అందుకే రోహిత్ సెంచరీ మిస్ కావడం చూసి నిరాశ చెందాను. నేను సాధించలేకపోయాను.. రోహిత్ అయినా ఆ ఘనత అందుకోవాలి" అని అభిలషించాడు. అదే సమయంలో 2023 ప్రపంచకప్ తర్వాత రోహిత్ బ్యాటింగ్ శైలిలో మార్పు వచ్చిందని గవాస్కర్ విశ్లేషించాడు. "ప్రపంచకప్‌లో మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడేవాడు. ఇప్పుడు తన వికెట్‌కు ఎక్కువ విలువ ఇస్తున్నాడు. ఇది మంచి పరిణామమే. అయినా, రోహిత్‌ను నేను 30-40 పరుగులు చేసే ఆటగాడిగా కాకుండా, 'సెంచరీల వీరుడు'గానే చూస్తాను" అని స్పష్టం చేశాడు.

# మహేష్ బాబు పేరిట నమోదైన వరస్ట్ రికార్డులు ఏంటంటే.?

'రాజకుమారుడు' సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నటుడు మహేష్ బాబు...మొదటి సినిమాతోనే ప్రిన్స్ గా తనకంటూ ఒక ట్యాగ్ ను ఏర్పాటు చేసుకున్నాడు. ఆ తర్వాత చేసిన సినిమాలతో కొంతవరకు మెప్పించినప్పటికి తన పూర్తిస్థాయి నట పోటెన్షియాల్టిని బయటికి తీసిన సినిమా మాత్రం 'నిజం' అనే చెప్పాలి. అందులో ఒక డీసెంట్ యాక్టింగ్ లో మహేష్ బాబు నటన చూసిన చాలా మంది మహేష్ బాబు గొప్ప నటుడు తను ఎలాంటి పాత్రనైనా సరే చేయగలడు అంటూ అతని గురించి గొప్పగా మాట్లాడారు. ఇక ఈ క్రమంలోనే 'ఒక్కడు' సినిమాతో ఆయన మాస్ లో తన ఫ్యాన్ ఫాలోయింగ్ ను విస్తరించుకున్నాడు. అలాగే తన కెరియర్ లోనే మొదటి బ్లాక్ బాస్టర్ సక్సెస్ ని సాధించాడు. పోకిరి, దూకుడు, శ్రీమంతుడు, భరత్ అనే నేను, మహర్షి లాంటి సినిమాలతో ఇండస్ట్రీ రికార్డులను క్రియేట్ చేశాడు. యావత్ తెలుగు సినిమా ప్రేక్షకులందరిని అలరించాడు. అలాంటి మహేష్ బాబు కెరియర్ లో కొన్ని వరస్ట్ రికార్డులు కూడా ఉన్నాయి. మహేష్ అభిమానులు వీటి గురించి మాట్లాడడానికి



పెద్దగా ఇష్టపడరు. కానీ మహేష్ బాబు ఎవరినైతే నమ్మాడో వాళ్లే అతనికి వరస్ట్ రికార్డులను కట్టబెట్టారు. అప్పటినుంచి మహేష్ బాబు పూర్తి కథలను విని డేట్స్ ఇవ్వాలని బ్లైండ్ గా ఫిక్స్ అయ్యాడు. తమిళ్ సినిమా ఇండస్ట్రీలో తుపాకీ, కత్తి లాంటి వరుస బ్లాక్ బాస్టర్ సక్సెస్ లను



అందుకున్న మురుగదాస్ డైరెక్షన్లో నటించాలని ఉంది అంటూ మహేష్ బాబు ఒక ఇంటర్వ్యూలో ఓపెన్ గా చెప్పాడు. దాంతో మురుగదాస్ సైతం మహేష్ బాబు నిర్ణయానికి కట్టుబడి 'స్పైడర్' అనే సినిమాని మహేష్ బాబుతో చేద్దామని అతనికి కథను వినిపించాడు. కథ కూడా మహేష్ బాబు ఫైనల్ చేశాడు. మొత్తానికైతే మురుగదాస్ మీద పూర్తి నమ్మకంతో సినిమా ఎలా వస్తుంది ఏంటి అనే విషయాలను కూడా పట్టించుకోని మహేష్ బాబు తనను పూర్తిగా నమ్మాడు. దాంతో కథ విషయంలో కొన్ని మార్పులు చేర్పులు చేసిన మురుగదాస్ మొత్తానికైతే స్పైడర్ సినిమా రూపంలో మహేష్ బాబుకి ఒక భారీ డిజాస్టర్ ను కట్టబెట్టాడు. 120 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా దాదాపు 50 కోట్ల వరకు నష్టాన్ని మిగిల్చింది...

**బ్రహ్మోత్సవం**

'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాతో సక్సెస్ ని అందించిన శ్రీకాంత్ అడ్డాల తో మహేష్ బాబు మరో సినిమా చేయాలనుకున్నాడు. ఒక సినిమాతో తనకి సక్సెస్ ను అందించిన దర్శకుడిని మరోసారి రిపీట్ చేస్తూ మూవీ చేయడం మహేష్ కి అప్పట్లో ఆనవాయితీగా మారింది. కాబట్టి సీతమ్మ వాకిట్లో మూవీ తరువాత మరోసారి శ్రీకాంత్ అడ్డాలను సైతం కథ రెడీ చేసుకోమని చెప్పాడు. దాంతో 'బ్రహ్మోత్సవం' కథతో శ్రీకాంత్ మహేష్ బాబు దగ్గరికి వచ్చాడు. నిజానికి మహేష్ బాబు ఆ పూర్తి కథ కూడా వినకుండా కేవలం శ్రీకాంత్ అడ్డాల మీద ఉన్న నమ్మకంతోనే అతనికి సినిమా ఇచ్చాడు. నిజానికి బ్రహ్మోత్సవం సినిమాలో కథ ఏమీ ఉండదు. ఎంతసేపు రిలేషన్ షిప్స్ మీదనే సినిమాను నడిపించే ప్రయత్నం చేశాడు. కానీ అందులో కోర్ ఎలిమెంట్ ఏంటి అనే విషయాన్ని పర్ఫెక్ట్ గా చెప్పలేకపోయాడు. ఎమోషన్స్ సైతం పర్ఫెక్ట్ గా హ్యాండిల్ చేయడంలో దర్శకుడు పూర్తిగా విఫలమయ్యాడు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో బ్రదర్స్ మధ్య బాండింగ్ చాలా గొప్పగా చూపించిన దర్శకుడు బ్రహ్మోత్సవం సినిమా విషయంలో పూర్తిగా చేతులెత్తేశాడు. దానివల్ల ఈ సినిమా భారీ ఫ్లాప్ గా నిలిచింది. దాదాపు 40 కోట్ల వరకు ప్రొడ్యూసర్లకు నష్టాన్ని మిగిల్చింది...



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965